

12 లో

కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్‌వాడీలు, ప్రసంగిస్తున్న భాగం హేమంతరావు




# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం | 21 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 12


# అర్హులకు రుణమాఫీ ఫలాలు అందాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

## రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేశాం : కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం సెప్టెంబర్ 20(ఖమ్మం బ్యూరో) :** రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన లక్ష రూపాయల లోపు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రుణమాఫీ, జి. ఓ. 58, 59, గృహలక్ష్మి, ఆసరా పెన్షన్, నివాస స్థలాల పట్టాల పంపిణీ, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం, తెలంగాణకు హరితహారం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రుణమాఫీ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అదనపు కలెక్టర్లు సత్య ప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ పథకం సంబంధించి నిధులు బ్యాంకులలో జమ చేయడం జరిగిందని, అర్హత గల రైతుల ఖాతాల వివరాలు అందించని వారి వివరాలు సేకరించి పోర్టల్ బ్యాంకుల వారీగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న అర్హులైన వారి భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం జి. ఓ. నం. 58, 59 ద్వారా అవకాశం కల్పించి 58 లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరిగిందని, 59 క్రింద దరఖాస్తు చేసుకున్న వారికి నోటీసులు అందించడం జరిగిందని, జి ఓ నిబంధనల మేరకు ప్రభుత్వ రుసుము చెల్లించిన వారి భూముల క్రమబద్ధీకరణకు చర్యలు తెలిపారు. ఇంటి నివాస స్థలం కలిగిన అర్హులైన వారికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకున్న వారి సంబంధిత వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన పెన్షన్ దారు స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో నివాస స్థలాలకు పట్టాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేసి మరింత సాగు విస్తీర్ణం పెంచే విధంగా రైతులను ప్రోత్సహిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ హరితహారం పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టడంతో పాటు సంపద వనాల క్రింద మొక్కలు నాటేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా అటవీ శాఖ అధికారి సిదార్ద విక్రమ్ సింగ్, డిఅర్డిఓ పి.డి. విద్యాచందన, జిల్లా 2లో..

## జిఓ 59 ప్రక్రియను

# 15 రోజుల్లో పూర్తి చేస్తాం

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 20(మనం ప్రతినిధి) :** జిఓ 59 ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అల తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి పంట రుణాలు మాఫీ, నూతన రుణాలు మంజూరు, ఎరువుల సరఫరా, జిఓ 58, 59, గృహాలక్ష్మి, ఆసరా పింఛన్లు, సోషల్ వెల్ఫేర్ ఇంటి పట్టాలు, తెలంగాణ కు హరితహారం, పంచాయతి భవనాల నిర్మాణం, ఆయిల్ పామ్ సాగు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ ఐడిఓసి మినీ సమావేశపు హాలు నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ, ఎరువుల లభ్యత, ఆసరా ఫించన్, ఇంటి పట్టాల పంపిణీ, గృహలక్ష్మి , జీఓ 58 , హరితహారం, పంచాయతీ భవనాల నిర్మాణం, హరితహారం, ఆయిల్ పామ్ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్ల నుంచి గ్రామాల వారీగా రుణమాఫీ వివరాలు సేకరించి వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పంట రుణమాఫీతో పాటు నూతన రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. బ్యాంకర్లు నుంచి గ్రామాల వారీగా రుణమాఫీ వివరాలు సేకరించి వ్యవసాయ విస్తరణ అధికారులచే క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని తెలిపారు. అక్టోబర్ మాసం నాటికి కేటాయించిన మేర ఆయిల్ పామ్ సాగు జరిగేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి నెలా లక్ష్యాలను నిర్దేశించుకుని సాధన దిశగా కృషి చేస్తామని కలెక్టర్ సూచించారు. రైతు రుణమాఫీ సంబంధించి చివరి రైతు వరకు లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని, బ్యాంకర్లను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు లభించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న 15 రోజుల్లో ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కి సంబంధించి అర్హులందరికీ పట్టాలు పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. గృహలక్ష్మి పథకానికి సంబంధించి జిల్లాకు కేటాయించిన 2లో..

# అభివృద్ధిలో నాకెవ్వరూ సాటి లేరు

## – ఎమ్మెల్యే వనమా
## – కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా


**కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధిలో తనకెవరూ సాటి లేరని, కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండాగా పనిచేస్తున్నానని ఎంఎల్‌ఏ వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6, 12, 25, 21 వార్డు రామవరం, ఎస్సిబి నగర్, హనుమాన్ బస్తి, గణేష్ బస్తిలో సుమారు 3 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వనమా శంకుస్థాపనలు చేసారు.**

5 లో





# నవయుగ వైతాళికుడు గురజాడ



గురజాడ అప్పారావు గారు తెలుగు సాహిత్య ప్రపంచంలో యుగకర్త గా భాసిల్లిన వాడు. ప్రజలు మాట్లాడే భాషను వచన భాషగా తన రచనలకు ఊతంగా చేసుకొని ప్రజలను దేశభక్తి వైపుకు మరలించిన గొప్ప వ్యక్తి.దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా!
వొట్టి మాటలు కట్టిపెట్టోయి
గట్టి మేల్ తలపెట్టవోయి.

ఆధునిక సాహిత్యంలో ప్రజలను తన ప్రబోధంతో ప్రేరేపించిన విశిష్ట రచయిత గురజాడ...
యీసురోమని మనుషులుంటే
దేశమే గతి బాగుపడునోయి?
జల్దుకొని కళలెల్ల నేర్చుకుని
దేశి సరకులు నింపవోయి...

ప్రజలు నిరంతరం ఉత్సాహంతో దేశాభ్యుదయం కోసం శ్రమించి ప్రపంచంలో అగ్ర భాగాన ఉంచాలని అని తన రచనల ద్వారా కోరినవాడు గురజాడ.
కాసుకు లోనై తల్లీ తండ్రీ
నెనరూ న్యాయం విడనాడి
పుత్తడి బొమ్మను పూర్ణమ్మను వొక
ముదుసలి మొగుడుకు ముడి వేస్రీ...

పుత్తడి బొమ్మ పూర్ణమ్మ అనే గేయంలో బాల్యవివాహాలను అత్యంత తీవ్రంగా నిరసించి ఆనాటి సాంఘిక దురాచారాన్ని రూపుమాపడానికి తన వంతు కృషి చేసిన సంఘ సంస్కర్త గురజాడ. ముక్కుపచ్చలారని పసిబిడ్డలను కాటికి కాళ్లు చాపి కూర్చున్న ముసలి వాళ్లకు పెళ్లి చేసే దారుణమైన వ్యవస్థను తన రచనలలో చీల్చిచెండాడిన మానవతావాది గురజాడ.
గుత్తునా ముత్యాల సరములు
కూర్చుకుని తేటైన మాటల
కొత్త పాతల మేలు కలయిక
కొత్త మెరుంగులు జిమ్మగా..

అప్పటికి సమాజంలో వేళ్లూనుకుపోయిన గ్రాంథిక భాష వరవడిని ఎదిరించి మాట్లాడే భాషనేవాడుక భాషను ప్రవేశపెట్టిన తొలి రచయిత గురజాడ. గిడుగు రామ్మూర్తి పంతులు కంటే ముందే వ్యవహారిక భాష ఉద్యమానికి ఆధారమైనవాడు గురజాడ. కన్నుగానని వస్తుతత్వము కాంచనేర్పరు లింగిరీజులు, వారి విద్యలు కరచి సత్యమరసితిన్' అంటూ ఆధునిక కవిత్వానికి నాంది పలికి తెలుగు సాహిత్య చరిత్రకు నూతన ఒరవడి దిద్ది ఎటువంటి అస్పష్టతకు తావులేని కవిత్వాన్ని అందించాడు. మనవాళ్ళు వట్టి వెధవాయలోయ్', డామిట్ కథ అడ్డం తిరిగింది లాంటి వాక్యాలు విన్న ఎవరికైనా కన్యాశుల్కం నాటకం ఖచ్చితంగా గుర్తొస్తుంది.. గిరీశం చేసే విన్యాసాలు, మధుర వాణి జాణత్వం, అగ్నిహోత్ర అవధానుల చండశాసనత్వం, వెంకటేశం అమాయకత్వం వంటి పాత్రల చిత్రణ గురజాడ వారి హాస్య చతురతకు, ఆనాటి సామాజిక పరిస్థితుల వాస్తవ చిత్రణకు ఉదాహరణలు.గురజాడ వారికి అత్యంత పేరు తీసుకు వచ్చిన ఈ నాటకం తొలి తెలుగు ఆధునిక రచనగా పేరుపొందినది. ఆనాటి వితంతువుల జీవిత దారుణ పరిస్థితులను ఎదిరించి వారికి పునర్వివాహం ఎంత అవసరమో తెలియజెప్పిన తొలి సంఘ సంస్కరణ రచనగా దీనిని ముక్తకంఠంతో ఏకగ్రీవంగా ఆమోదించబడింది.తర్వాత కాలంలో సాంఘిక వస్తు ఆధారంగా వచ్చిన రచనలన్నిటికీ మార్గదర్శకంగా నిలిచింది కన్యాశుల్కం.125 సంవత్సరాల పైబడి ఇప్పటికీ అత్యంత ప్రజాదరణ కలిగిన రచన ఇది..అన్నదమ్ముల వలెను జాతులు, మతములన్నియు మెలగవలెనోయ్భిన్న జాతులు విభిన్న మతాలు భిన్న భాషలు కలయికగా ఉన్న భారతదేశంలో అందరూ కలిసి జీవించాలని అదే ఐకమత్యానికి గుర్తు అని గురజాడ ప్రబోధించారు.ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుంది.బాల్య వివాహాలు వితంతువుల పై ఆనాటి సామాజిక భౌతిక మానసిక దాడులపై తీవ్రంగా స్పందించిన గురజాడ స్త్రీ శక్తిని ఔన్నత్యాన్ని ప్రశంసిస్తూ ఏనాటికైనా మహిళ చరిత్రను తిరగరాస్తుంది అని పరిపాలిస్తుందనితన రచనల ద్వారా స్పష్టం చేశారు.తిండికలిగితే కండ కలదోయ్..కండ కలవాడేను మనిషోయ్.ఎవరికి వారు తమ తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి జీవించటానికి ప్రధానంగా శారీరక దారుఢ్యాన్ని కలిగి ఉండాలని అప్పుడే మనం ఎటువంటి పరిస్థితుల్లో అయినా విజయం సాధించగలమని అనేక సందర్భాల్లో గురజాడ తెలియజేశారు.సొంత లాభము కొంత మానుకు, పొరుగువాడికి సాయపడవోయిగురజాడ వారి వాక్యాన్ని నిరంతరం తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో గుర్తు చేసుకుంటూనే ఉంటారు. ఉపాధ్యాయులు తమ శిష్యులకు, పెద్దలు పిల్లలకు, ఇతరులకు సహాయపడే విషయాలు చెప్పేటప్పుడు ఖచ్చితంగా స్మరిస్తారు. స్వార్థపూరితంగా లేకుండా ప్రతి సందర్భంలో మనకున్నదాంట్లో ఎంతోకొంత ఎదుటివాడికి సహాయపడాలని అప్పుడు అందరూ సంతృప్తితో జీవించవచ్చని గురజాడ అభిప్రాయం.
దేశమనియెడి దొడ్డ వృక్షం,
ప్రేమలను పూలెత్తవలెనోయ్...

దేశమనేది మహా వృక్షమని దాని నుండి పూచే పూలు ప్రేమ పూర్వకంగా జీవించే మనం అందరం అని గురజాడ భావన. కవిత్రయం అంటే తిక్కన, వేమన, గురజాడ అని శ్రీ శ్రీ పేర్కొన్నాడు అంటే గురజాడ ఎంతగా తెలుగు దేశాన్ని తన రచనల ద్వారా ప్రభావితం చేశాడో అర్థమవుతుంది. అన్నిటికంటే మించి దేశభక్తి, సంఘ సంస్కరణ అనే రెండు గొప్ప అంశాలను తన రచనలకు ప్రాణంగా చేసుకొని సాహిత్య చరిత్రలో శిఖరాయమాన రచయితగా నిలిచినవాడు గురజాడ.

**(నేడు గురజాడ జయంతి సందర్భంగా..)**



**– అట్లూరి వెంకట రమణ**
**కవి, రచయిత**
**9550776152**

# నేలకొండపల్లి వాసికి ఓయూ డాక్టరేట్ ప్రదానం

## పలువురి అభినందనలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 20(మనం న్యూస్) :** పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంధాలయ శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పి విజయ్ కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు ఈ మేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్కే పవన్ కుమార్ పర్యవేక్షణలో ఇన్ఫర్మేషన్ లిట్రసి ప్రోగ్రామ్స్ ఇన్ లైబ్రరీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ ఏ స్టడీ అనే సిద్ధాంత గ్రంథానికి గాను డాక్టరేట్ పొందారన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. విజయ్ కుమార్ 2011లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మణుగూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మొదటి పోస్టింగ్ లో జాయిన్ అయ్యారు. 2016 లో ప్రమోషన్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ లో నియమించబడ్డారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీలలో గల సదుపాయాలను ఆన్లైన్ రిసోర్సెస్ ను లైబ్రరీ సర్వీసెస్ ను కళాశాల గ్రంధాలయ అధికారులు ఏ విధంగా విద్యార్థులకు అందిస్తున్నారు? వనరుల సద్వినియోగానికి ఎలాంటి ఆన్లైన్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తున్నారు? అనే అంశాలపై పరిశోధనా గ్రంధాన్ని సమర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంధాలయాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నత విద్యకు, ఉద్యోగ సాధనకు గ్రంథాలయాలను ఎలాంటి సమాచార వనరులను వినియోగిస్తున్నారో ఈ సిద్ధాంత గ్రంథంలో వివరించారు. విజయ్ కుమార్ కు డాక్టరేట్ లభించడం పట్ల నేలకొండపల్లి మండలానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు. తన పరిశోధనకు సహకరించిన ఉస్మానియా యూనివర్సిటీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథపాలకులకు, తమ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎంఆర్పిఎస్, ఎంఎస్పి రాస్తారోకో

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 20(మనం న్యూస్) :** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ చింతిరాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ రాబోయే మూడు రోజుల్లోనే ఎస్సీలను వర్గీకరించి చట్టబద్ధత కల్పించాలన్నారు. ఎస్సీల్లోని 59 ఉప కులాలకు న్యాయం జరగాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారన్నారు. మాలల్లోనే కొంతమంది స్వార్థపరులు వర్గీకరణను వ్యతిరేకిస్తూ వాళ్ల స్వార్థం కోసం రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ గత కొద్ది రోజులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శిబిరానికి నేలకొండపల్లి కాంగ్రెస్ మండల నాయకులు మామిడి వెంకన్న మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి పొట్టపింజర బాలస్వామి మాదిగ, తోళ్ళ వెంకన్న, మాదాసు వెంకన్న మాదిగ , శ్రీకాంత్, హనుమంతరావు, వడ్లమడి ప్రసాద్, వంగూరి వెంకన్న , కిన్నెర రమేష్, కుక్కల బాలు, కుక్కల సామేలు, తోళ్ళవిష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రదానం



**కల్లూరు, సెప్టెంబర్ 20( మనం న్యూస్):** చెన్నూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డిబేట్ డ్రాయింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు చెన్నూరు గ్రామ సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడారంగంలోనే కాకుండా విద్యారంగంలోనూ రాణించి చక్కటి భవితకు బంగారు బాటలు వేసుకోవలని సూచించారు. కష్టపడి చదివే విద్యార్థులకు పాఠశాల తరపున పారితోషం అంద చేయడం జరుగుతుందని అన్నారు. ఆమె విద్యార్థులకు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్ , ఉపాధ్యాయులు కోటేశ్వరరావు ,నాగేశ్వరావు , రఘు ,పంచాయతీ కార్యదర్శి నాగశేషారెడ్డి పాల్గొన్నారు.

# అర్హులకు రుణమాఫీ

**(మొదటి పేజీ తరువాయి)**

వ్యవసాయ శాఖ అధికారిణి సరిత, జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి అనసూర్య, జడ్.పి.సి.ఇ.ఓ. వి.వి.అప్పారావు, పిఆర్ ఎస్.ఇ. చంద్రమౌళిశ్వర్రావు, ఇ.ఇ. కె.వి.కె.శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ.ఈ.వెంకట్రాం, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్,ఎల్.డి.ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం, కల్లూరు అశోక్ చక్రవర్తి, గణేష్, ఎస్.డి.సి. రాజేశ్వరి, డి.సి.సి.బి. జి.ఎం. నర్మదా, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, కలెక్టరేట్ సూపరడెంట్స్ మదంగోపాల్, రంజిత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిఓ 59 ప్రక్రియను..

**(మొదటి పేజీ తరువాయి)**

ఇండ్లకు లబ్దిదారులను త్వరితగతిన ఎంపిక చేసి, రెండు వారాల్లో ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులకు గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, డిసెంబర్ నాటికి ప్రతి గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, అటవీ అధికారి కిష్టా గౌడ్, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డిఆర్వో రవీంద్ర నాథ్, ఉద్యాన అధికారి మరియన్న, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఎల్డిఎం రామిరెడ్డి, ఆర్డిఓ లు శిరీష, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

**– ప్రభుత్వ విప్ రేగా**

**మణుగూరు సెప్టెంబర్ 20 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మణుగూరు మండలం స్థాయి పాఠశాల క్రీడా ఉత్సవాలు ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు శారీరక శ్రమతో కూడిన క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకుపోతుంది అన్నారు అన్ని రకాల క్రీడలను అనుకూలంగా పనిచేసే క్రీడాలకు క్రీడా రంగానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. క్రీడాకారులు మంచిగా ఆడి జాతీయ స్థాయిలో విజయం సాధించడానికి దేశానికి మన తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ కి మంచి పేరు తేవాలని కోరారు నాకు క్రీడలు అంటే ఇష్టం అని క్రీడలకు క్రీడాకారులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సదుపాయాలు కల్పించి వారి నైపుణ్య ప్రదర్శించే అవకాశం కల్పించింది అన్నారు.



# నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 20 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోహరంపల్లి బంజర గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన అక్క తమ్ముడు ఏడాకుల ఝాన్సీ ప్రేమ్ సాయి రెడ్డి కి పై చదువుల నిమిత్తం రూ 30,000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఏడాకుల బాబు రెడ్డి ,పద్మ దంపతులకు పాప ఝాన్సీ, బాబు ప్రేమ్ సాయి రెడ్డి వున్నారు పాప డిగ్రీ ద్వితీయ సంవత్సరం,బాబు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు ఇద్దరూ కూడా చిన్నప్పటి నుండి చదువుల్లో ముందు వుండేవారు వీరిది పేద కుటుంబం కావడంతో భార్య భర్త ఇద్దరూ కూలీ పని చేసి ఇద్దరూ పిల్లలని బాగా చదివిస్తున్నారు. వారికి ఆర్థిక ఇబ్బందులు వున్నా కానీ వారిలా తమ పిల్లలు కష్ట పడకూడదు అని రాత్రి పగలు కష్టం చేస్తూ చదివిస్తున్నారు. తమకు వచ్చే చాలీచాలని సంపాదనతో ఇద్దరు పిల్లలను చదివిస్తూ సంతోషంగా వుండే వీరి కుటుంబాన్ని విధి చిన్న చూపు చూడటంతో ఇటీవల వారి తల్లి పద్మ డెంగ్యూ జ్వరంతో మరణించడం వారి కుటుంబాన్ని శోక సముద్రంలో ముంచింది అంతేకాకుండా బాబు రెడ్డి కి డిస్క్ సమస్యతో ఆపరేషన్ చేయవలసి వుంది బాబు రెడ్డి ఆపరేషన్ ఇద్దరి పిల్లల చదువులు కొరకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా వారికి సహాయం చేయాలని నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆ కుటుంబాన్ని ఓదార్చి ఎప్పుడు అండగా వుంటామని చెప్పి వారికి 30,000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మెన్ బత్తుల రామ కొండా రెడ్డి మాట్లాడుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అందరితో కలిసి మెలిసి ఉండే పద్మ చిన్న వయస్సులోనే మరణించడం ఎంతో బాధాకరమైన విషయమని ,వారి పిల్లలను బాగా చదివించాలని కోరికతో కూలీ పని చేస్తూ తన కుటుంబానికి ఆసరాగా వుండే ఆమె మరణించడం వారి కుటుంబానికి తీరని లోటు, అందుకే వారి పిల్లల చదువులు మధ్యలో ఆగకుండా వారి కుటుంబానికి నేస్తం ట్రస్ట్ తరుపున ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అలాగే వారి కుటుంబానికి అండగా వుంటామని చెప్పడం జరిగింది. పేదవారికి విద్య ,వైద్యం కొరకు సహాయం చేయడానికి మా నేస్తం ట్రస్ట్ ఎప్పుడు ముందు వుంటుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి , ట్రజరర్ ఇండ్ల వెంకట రాజేష్ , ట్రస్ట్ సభ్యులు సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండా రెడ్డి , ఆవుల శివ నాగిరెడ్డి, పేరం రామిరెడ్డి, డి బాల నారాయణ రెడ్డి,బత్తుల మల్లీశ్వరి,ఇండ్ల సౌజన్య ,స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆవుల మహేష్ రెడ్డి,గ్రామస్థులు కంకర కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**15 లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మానానికి శంకుస్థాపన**

**కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేసిన ప్రజా ప్రతినిధులు,నాయకులు**

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి జనార్ధన్ టెంట్ హౌస్ వరకు ఉన్న రహదారి ఎన్నో ఏళ్లుగా గొతులతో కూడుకొని వాహనదారులకు,ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది ఈ మేరకు ఎమ్మెల్యే రేగా కృషి మేరకు జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత,సర్పంచ్ స్వప్న పలువురు బిఆర్ఎస్ నాయకుల కోరిక మేరకు దాదాపు 15 లక్షల రూపాయల నిధులతో మంజూరు అయిన సీసీ రోడ్డు కి బుధవారం ఉదయం సర్పంచ్ సిరిపురం స్వప్న,పాలకమండలి సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దలు కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపన చేసి సీసీ రోడ్డు నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు స్వప్న పాలక మండలి సభ్యులు ఆరిఫ్, సొసైటీ డైరెక్టర్ బోల్లు రవి,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రసిడెంట్ గొనెల నాని గ్రామ పెద్దలు డా:లక్కోజు విష్ణు రమేష్ మండల నాయకులు తోకల సతీష్,బొల్లు సాంబ,సాధిక్ పాషా,పున్నం పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య సలహాదారులు షాబిర్ పాషా బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు,జిల్లా సీనియర్ క్రికెటర్ మందా ప్రసాద్ మండల యూత్ నాయకులు కుమ్మరి పల్లి నాగరాజు,కాసిం,శివ గ్రామ యువత గుండె సతీష్,తోకల సాయి,బొగ్గుల ప్రసాద్, కొండా సందీప్,శాంకురి సందీప్,బర్ల వంశీ పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు కాంగ్రెస్ అభయహస్తం

**– ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే తాట**



**దమ్మపేట, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం గ్యారెంటీ కార్డును గడపగడపకు మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమలు చేయనున్న కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీ కార్డును వివరించారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంకక్షను నెరవేర్చిన సోనియా గాంధీ మాటల్లో ఈ 6 హామీలు ప్రకటించటం జరిగింది.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీగెలిపిస్తే ఆ హామీలు కూడా నెరవేర్చుతాం అన్నారు.. ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రరావు , జ్యేష్ట సత్యనారాయణ చౌదరి , దాసరి నాగేంద్రబాబు, కోడూరు శ్రీనివాస్ , మోహన్ , తమ్మిశెట్టి పోసి , ఏసు , రోశయ్య , వెంకటనారాయణ , భూక్య ప్రసాద్ , కుంజా వెంకటేశ్వరరావు , ఆకిరపల్లి రాంబాబు , మంగరాజు , అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్కోడ్ బొడ్రాయి సెంటర్ వద్ద అన్నదాన కార్యక్రమం

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** వరసిద్ధి వినాయక నవ రాత్రుల సందర్భంగా మర్కోడు గ్రామంలోని బొడ్రాయి సెంటర్ లో కొలువై ఉన్న గణేష్ మహారాజ్ మండపం వద్ద తాళ్లపల్లి నవీన్ సునీత దంపతుల కుమారుడు హేమంత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఈ అన్నదాన కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, సర్పంచ్ కొమరం శంకర్ బాబు, గ్రామ పెద్ద తాళ్లపల్లి వెంకన్న వ్యాపారవేత్తలు తాళ్లపల్లి రామ్మూర్తి, తాళ్లపల్లి నాగేశ్వరరావు, బుర్ర రాంబాబు, అనుమోల వెంకన్న, చంద్రం, పూణెం కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## వేదుళ్ళచెరువు లో పీకేఎస్పి వారి ఆధ్వర్యంలో ఆదర్శవం వృద్ధాశ్రమం ప్రారంభం

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 20 (మనం న్యూస్) :** తిరమలాయపాలెం మండల పరిధిలోని వేదు ళ్ళ చెరువు గ్రామంలో నందు డీకే ఎస్పి వారి ఆధ్వర్యంలో. ఆదర్శ హోమ్ (వృధాశ్రమం ) బుధవారం ప్రారంభించడం జరిగింది.వృద్ధాశ్రమం ప్రారంభకులు బ్రదర్. జి . సాంసన్ (మార్త హోమ్ డైరెక్టర్ మినిస్ట్రీస్ డైరెక్టర్ గారు. జి సామ్యూయల్ రాజ్ . మరియు కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ తిరుమలయపాలెం సామజిక వేత్త కొమ్ము పుల్లయ్య ఎదుళ్లచెరువు గ్రామ పెద్దలు నేరెడీ సత్యం, తురక రాంబాబు, బొగ్గారాపు శ్రీకాంత్, పులకని రాముడు, కాంపటి శ్రీను, వేగినాటి వెంకటరావు వేదుళ్లచెరువు డీలర్ ముత్తయ్య డి కె ఎస్ పి ఫౌండర్ %ౖ%డైరెక్టర్ మహంకాళి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# ఈనెల 24న గద్దర్ సంస్మరణ సభ

- గద్దర్ అమరత్వం..జహీర్ లౌకికత్వాన్ని చాటిపెపుదాం
- 24న జరిగే 'స్మారక స్ఫూర్తి సదస్సు'కు జనం తరలిరావాలి
- సమయత్త సమావేశంలో నిర్వాహకుల పిలుపు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 20 (మనంప్రతినిధి) :** గద్దర్ అమరత్వం, జహీర్ అలిఖాన్ లౌకికత్వాన్ని ఈ నెల 24న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగనున్న స్మారక స్ఫూర్తి సదస్సు ద్వారా ప్రజలకు చాటిచెబుదామని ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. సెప్టెంబర్ 24న, కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్లో జరగనున్న సదస్సు ప్రచార, సమాయత్త సమావేశం బుధవారం కొత్తగూడెం క్లబ్లో జరిగింది. ప్రజా యుద్ధ నౌకగా, ప్రజా కళాకాడుడిగా, ప్రజా గాయకుడిగా పేరుగడించిన గద్దర్ మృతి తీవ్రదిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జరిగిన ఉద్యమంలో గద్దర్ పాత్ర ప్రముఖమైందని, వారు కొనియాడారు. ఆటా పాటా తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసిందని, తెలంగాణ సమాజాన్ని స్వరాష్ట్ర ఉద్యమం వైపు నడిపించిందన్నారు. తన ఆటా, పాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఐదు దశాబ్దాలపాటు తన స్వర ఉద్యమ ప్రస్తానాన్ని నిర్విరామంగా కొనసాగించారని పేర్కొన్నారు. గద్దర్ ఆటకు, పాటకు ప్రాణమైన, చిరకాల ప్రజాస్వామిక లౌకిక వాది, సిసాసత్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్, విద్యావేత్త జహీర్ అలీఖాన్ కూడా గద్దర్ అంతిమ యాత్రలో పాల్గొంటూ ప్రాణాలొదలడం బాధాకరమన్నారు. భారత రాజ్యాంగాన్ని, సెక్యులరిజాన్ని కాపాడుకోవాలని, గద్దర్, జహీర్ తమ తుదిశ్వాసవరకు ప్రజలను చైతన్యవంతం చేసే భాద్యతను మోశారని, వారి స్ఫూర్తి, ఆశయాలను సాధించేందుకు తెలంగాణ సమాజం కార్మోణ్ముఖులం కావాలని, అందులో భాగంగానే స్ఫూర్తి సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సదస్సుకు అతిథులుగా కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మల్లు భట్టివిక్రమార్క, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్, టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం, న్యూడెమోక్రసీ పార్టీల రాష్ట్ర నాయకులు సాధినేని వెంకటేశ్వర్రావు, ఆవునూరి మధులతో పాటు, ఆత్మీయ అతిథులుగా ప్రొఫెసర్లు కంచె ఐలయ్య, చింతకింది కాసిం, ప్రజాకవి జయరాజు, కవి, గాయకులు అందె శ్రీ, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, భారత దళిత సేన చైర్మన్ జె.బి.రాజు, సోషల్ డెమోక్రటిక్ ఫోరం నుండి ఆకునూరి మురళి ఐఏఎస్, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డా. వాసిరెడ్డి రమేష్ బాబు తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. దీంతోపాటు గద్దర్ అన్న యాదిలో ఆట– పాట లో భాగంగా ఏపూరి సోమన్న కలాబృందం, తెలంగాణ సినీ సంగీత దర్శకుల అధ్యక్షులు బల్లెపల్లి మోహన్, రచయిత గాయకులు ఎస్పాల్, మిట్టపల్లి సురేందర్, లతోపాటు రాష్ట్ర, జిల్లా స్థాయి గాయకులు, రచయితలు, కళాకారులతో ఆట.. పాట.. మాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నందున పార్టీలు, యూనియన్లు, ప్రజా, సామాజిక సంఘాలకు అతీతంగా హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ జె.బి. శౌరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస.కె. సాబీర్ పాషా, బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్ర కామేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ బి కృష్ణయ్య పర్యావరణ వేత్త ముక్కలు వెంకటయ్య మాట్లాడారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు బందెల నరసయ్య, కూసపాటి శ్రీనివాస్, మల్లెల రామనాథం, డిహెచ్ఎస్ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కె. రత్నకుమారి, వాసం రామకృష్ణ దొర, రాజేష్ నాయక్, జలాల్, విజయలక్ష్మి, గడ్డం రాజశేఖర్, శంకర్, ఉపేందర్, హరికృష్ణ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా జె.వి.ఆర్ ఓసి ను సందర్శించిన తరుణ్ కత్తుల

- డైరెక్టర్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 20 (మనంప్రతినిధి)** :కొత్తగూడెం ఏరియాలోని జె.వి.ఆర్ ఓసిను డైరెక్టర్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరుణ్ కత్తుల బుధవారం సందర్శించారు. ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ కండిషన్స్ గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు . ఈ సందర్భంగా ఆయన ఎన్విరాన్మెంట్ కండిషన్స్ ను పరిశీలించారు. మరియు సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలను అందచేసారు . అనంతరం ఆయన ఎన్విరాన్మెంట్ రికార్డులను పరిశీలించి తన సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, ఎన్విరాన్మెంట్ జిఎం జె.వి.ఎల్.గణపతి, జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్.వెంకటాచారి, ఎస్ఓటు జిఎం జి.కోటిరెడ్డి, కొత్తగూడెం ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, ఏజీఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ నుండి రవి కిరణ్, సిహెచ్. శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ నరసింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ లక్ష్మణమూర్తి, జెవిఆర్ ఓసి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ సంతోష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పాము కరిచి గిరిజన మహిళ మృతి

### సరైన రహదారి లేక ఒక నిండు ప్రాణం బలి తల్లి మృతితో దిక్కుతోచని స్థితిలో చిన్నారులు.



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 20 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా భూర్గం పహడ్ మండల పరిధిలోని సారపా క గ్రామ శివారు అటవీప్రాంతంలో ఉన్న శ్రీరాంపురం ఎస్టి కాలనీలో పాము కరిచి గిరిజన మహిళ మృతి.పాము కరిచిన వ్యక్తిని అటవీ ప్రాంతంలో నుంచి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి సరైన రహదారి లేకపోవడంతో నానా అవస్థలు పడి హాస్పిటల్ కు తీసుకు వెళ్లేసరికి చనిపోతున్నరని ఆవేదన చెందుతున్న గిరిజనలు.గిరిజనులుగా పుట్టడమే మేము చేసిన తప్ప మాపై కనికరం చూపని అధికారులు నాయకులు ఇంకా ఎన్ని ప్రాణాలు బలిగొనాలో అర్థం కాని పరిస్థితి సరైన రోడ్డు కరెంటు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు గోసపెడుతున్నారు.పేరుకే గిరిజన నాయకులు కానీ గిరిజనల గురించి ఆలోచించిన నాయకులే లేరు ఏ ఒక్క నాయకుడు గానీ అధికారులు గానీ మా సమస్యల పట్టించుకున్న దాఖలాలు లేవు.ఎవరైనా ఒకరు చనిపోతే అప్పుడు కొందరు నాయకులు అధికారులు వచ్చి అది చేస్తాం ఇది చేస్తామని చెప్పటమే తప్ప ఇంతవరకు చేసిన పని మాత్రం శూన్యం. మా సమస్యల గురించి బిఎస్ఎస్ ఎం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామిల్ దగ్గరికి వెళ్ళాము ఆయన కేంద్ర మినిస్టర్ దగ్గర నుంచి మా గ్రామ సమస్యల మీద లెటర్ తీసుకొచ్చి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి భద్రాచలం ఐటిడిఏ పిఓ కి ఇవ్వటం జరిగింది.మాకు రోడ్డు కరెంటు డ్రైను కట్టించమని ఆర్డర్స్ ఇచ్చారు కానీ సంబంధిత అధికారులు ఇంతవరకు మా గ్రామంలోని ఎటువంటి పనులు కూడా చేపట్టలేదు ఇలా నిర్లక్ష్యం చేయడం వలన ఎన్నో ప్రాణాలు పోతున్నాయి దయఉంచి అధికారులు నాయకులు మాకు రోడ్డు కరెంటు డ్రైన్ అన్ని వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నాము.జిల్లా కలెక్టర్, పెద్ద నాయకులు మా పై చొరవ తీసుకొని మా గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని శ్రీరాంపురం ఎస్టి కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.

## 25న ఆశా వర్కర్ల రాష్ట్రవ్యాప్త సమ్మె



**ఏన్కూరు, సెప్టెంబర్ 20(మనం న్యూస్):** ఈనెల 25 నుండి ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్త సమ్మె చేయనున్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెకు వెళుతున్నట్లు ఏన్కూరు మండల ఆశా వర్కర్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ వైద్యాధికారి రాములుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. అనేక సంవత్సరాలుగా గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం పారితోషికాల పేరుతో అరకొరక వేతనాలు ఇచ్చి చేతులు దులుపుకుంటుందని సమ్మె నోటీసులో పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా ఫిక్స్ వేతనం కోసం పోరాడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏన్కూరు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఇనపనూరి అనురాధ, గుడిమెట్ల రజిత, భవాని తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు, వంట బిల్లులు తక్షణమే చెల్లించాలి

- డిమాండ్లు పరిష్కరించేవరకు సమ్మెను కొనసాగించాలి
- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్
- ప్రారంభమైన మిడ్డేమీల్స్ కార్మికుల నిరవధిక సమ్మె
- కలెక్టరేట్ వద్ద ప్రదర్శన – దర్నా

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 20 (మనంప్రతినిధి):** ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు నెలల తరబడి బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించకుండా, చట్టబద్ధ హక్కులు కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేయడం వల్లే మధ్యాహ్న భోజన కార్మికులు మరోసారి నిరవధిక సమ్మెకు పూనుకోవాల్సి వచ్చిందని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. బకాయి బిల్లులు, వేతనాలు, చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని, పనిభద్ర కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు. సమ్మె సందర్భంగా కలెక్టరేట్ ధర్నా చౌక్ లో ఏర్పాటు చేసిన నిరసన శిభిరం నుంచి ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ ద్వారా ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా నరాటి మాట్లాడుతూ పాఠశాలల్లో వందలాది మంది విద్యార్థులకు వంటా వార్పు చేస్తున్న మహిళాకార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.వెయ్యి గౌరవ వేతనం చెల్లిస్తూ చేతులు దులుపుకుంటోందన్నారు, ఈ వేతనాన్ని సైతం నెలల తరబడి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. శ్రమకు తగిన వేతనం చెల్లించాలని పలుమార్లు ఆందోళనలు చేపట్టినప్పటికి ప్రభుత్వం పెడచెవినపెడుతోందని విమర్శించారు. కోడిగడ్లు, ఆకుకూరలు, పప్పు, నూనెల బకాయి బిల్లులు, ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో మహిళా కార్మికులు అప్పులపాలయ్యారని, వీరికి చెల్లించే గౌరవ వేతనం కూడా సకాలంలో చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అంగన్వాడీ, ఆశా, తదితర స్కీం, కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచి మధ్యాహ్న భోజన కార్మికుల విషయంలో ప్రభుత్వం వివక్షత ప్రదర్శిస్తోందని ఆరోపించారు. డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎండి.యూసుఫ్, సత్తెనపల్లి విజయలక్ష్మి, దాసుల పుష్ప, మంగ, రాధా, లక్ష్మి పాల్గొన్నారు.



# కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధిలో నాకెవరు సాటి లేరు : ఎమ్మెల్యే వనమా

## - కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్దే నా ఎజెండా



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 20 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్దిలో తనకెవరూ సాటి లేరని, కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్దే తన ఎజెండాగా పనిచేస్తున్నానని కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6, 12, 25, 21 వార్డు రామవరం, ఎస్సిబి నగర్, హనుమాన్ బస్తి, గణేష్ బస్తిలో సుమారు 3 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వనమా శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్ సహకారంతో 215 కోట్ల రూపాయలతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే వనమా తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని, ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో కొత్తగూడెం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నానని , కొత్తగూడెం ప్రజల ఋణం తీర్చుకునేందుకు నిరంతరం పని చేస్తూ ఉంటానని ఎమ్మెల్యే వనమా తెలిపారు. కొత్తగూడెం ప్రజల సంతోషమే తన సంతోషమని తాను వలస నాయకుడిని కాదని, తన జన్మ స్థలం కొత్తగూడెం నియోజక వర్గమేనని, 24 గంటలు పేద ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడినని ఎమ్మెల్యే వనమా వ్యాఖ్యానించారు.

**పగటి వేషగాళ్ళ మాటలు నమ్మొద్దు....**

రాబోయే ఎన్నికలలో పగటి వేషగాళ్ళు, డబ్బు సంచులతో వస్తారని, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే వనమా ప్రజలకు సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల నుండి నన్ను ఎవరు దూరం చేయలేరని వనమా స్పష్టం చేశారు.వాడ, వాడలా ఎమ్మెల్యే వనమాకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మా కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, కౌన్సిలర్లు కూరపాటి విజయలక్ష్మి, సత్యవతి, బండి నరసింహ, సహెర బేగం, కోలాపురి ధర్మరాజు, రుక్మంగధర్ బండారి, పరమేష్ యాదవ్, అంబుల వేణు, వేముల ప్రసాద్, భూక్య శ్రీను, కంచర్ల జమలయ్య, కొ-ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, బిఆర్ఎస్ నాయకులు ఎంఎ రజాక్, సుందర్ రాజ్, యూసుఫ్, మాద శ్రీరాములు, కూరపాటి సుధాకర్, పూర్ణ, మసూద్, గౌస్, బాలాజీ నాయక్, సురేందర్, వాజీద్, భూక్య శ్రీను, గణేష్, లచ్చిరాం, పోస్టు ఆఫీసు వాసు, ఆశోక్, డాబా నాగేశ్వర రావు, నాగేష్, కొయ్యడ శ్రీను, రెడ్డి బ్రదర్స్, పురుషోత్తం, బి.శ్రీను, హైమత్, గడ్డం వెంకటేశ్వర్లు, కరాటే శ్రీను, అజయ్, ఖాజా, మొహీనుద్దిన్, దొమ్మేటి నాగేశ్వర రావు, రాజేందర్, షఫీ, మున్సిపల్ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల జీవితాలతో చెలగాట మాడితే సహించేది లేదు

## కార్మికులకు వెంటనే అగ్రిమెంట్ చేయాలి
## అఖిలపక్ష పార్టీ నాయకులు

**మణుగూరు సెప్టెంబర్ 20 (మనం న్యూస్) :** బుధవారం నాడు మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో బొగ్గు ముఠా గుమస్తా కార్మికుల కు అగ్రిమెంట్ చేయాలని కోరుతూ మణుగూరు పక్ష పార్టీ రాజకీయ నాయకులు పాల్గొన్నారు. బి అయోధ్య (సి పి ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు), కరివేది వెంకటేశ్వరరావు ( కె.వి.ఆర్) చందా సంతోష్, కాటబోయిన నాగేశ్వరరావు (కాంగ్రెస్), ముత్యాలవెంకటేశ్వరరావు, లింగంపల్లి రమేష్ (బీజేపీ), ఆర్ మధుసూదన్ రెడ్డి (సిపిఐ ఎంఎల్ ప్రజాపంద), మిడిదొడ్లనాగేశ్వరరావు (సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ), ఉప్పు తల వెంకటేశ్వరరావు (సిపిఎం), కూచిపూడి బాబు (తెలుగుదేశం),వెలగలపల్లి జాన్ (ఐ ఎన్ టి యు సి), తదితర నాయకులు పాల్గొని మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుండి కార్మికుల పక్షాన ఏఐటీయూసీ సిపిఐ పార్టీ నాయకత్వంలో కార్మిక హక్కుల కోసం అనేక అగ్రిమెంట్లు చేశామని, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత కార్మికులను చీల్చి అధికార పార్టీకి మద్దతుగా బి టి పి ఎస్ కాంట్రాక్టులతో అగ్రిమెంట్ చేయిస్తూ ఏకపక్షంగా డబ్బులను తీసుకుంటూ, రెండు సంవత్సరాల నుండి కార్మికులకు అగ్రిమెంట్ చేయకుండా అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని, గుమస్తాలకు రెండు సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా చెల్లించే పరిస్థితి లేదని వారు



ఆవేదన వ్యక్తం చేశారు.రేక్కాడితే గాని డొక్కాడని , కష్టం చేసే కార్మికుల నోరు కొట్టే పద్ధతిలో ,ఈనాడు కాంట్రాక్టు మరియు వారి కొమ్ముకాస్తున్న కొంతమంది అధికార పార్టీ వాళ్లు వ్యవహరిస్తూ ఉన్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఇకనైనా కాంట్రాక్టర్ ముందుకు వచ్చే అగ్రిమెంట్ చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం పనిచేస్తామనివారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు మండల పట్టణ కార్యదర్శి లు జంగం మోహన్ రావు , దుర్గ్యాలా సుధాకర్, ఎస్కే సర్వర్,అక్కినరసింహారావు,గురజాల గోపి (కాంగ్రెస్ పార్టీ),బొగ్గు ముఠా అధ్యక్ష కార్యదర్శులు జక్కుల రాజబాబు శ్రీకాకుళం వీరమల్లు, గుమస్తా సంఘం అధ్యక్ష కార్యదర్శులు భీమరాజు కృష్ణ ,తోట రమేష్, లింగస్వామి కోటయ్య నరసింహారావు ,దశరథ రాయల బిక్షం, మరియు బొగ్గు ముఠా గుమస్తా కార్మికులు పాల్గొన్నారు.

# సొసైటీ రుణాల్లో రాజకీయ జోక్యం తగదు

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 20 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం కోపరేటివ్ సొసైటీల లో కొత్త రుణాలు మంజూరు విషయంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ తిరుమలాయపాలెం మండలం కోపరేటివ్ సొసైటీలో రైతులకు కొత్త రుణాలు మంజూరు విషయంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని కొత్త రుణాల కోసం సొసైటీ దగ్గరికి వెళితే మీరు ఆ పార్టీ వారు ఈ పార్టీ వారు పలానా వాళ్ళు చెప్తేనే మేము లోన్ ఇస్తామని చెప్పి అధికారులు చెప్పడం దారుణమని ఎంతో సదుద్దేశంతో ఏర్పాటు చేసిన సహకార వ్యవస్థను రైతులను ఆదుకోకుండా కొత్త రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టడం దారుణం అని ఇప్పటికైనా రాజకీయ జోక్యం నివారించే అర్హులైన కొత్త రైతులకు రుణాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తిరుమలాయపాలెం సొసైటీ పరిధిలో కొత్త రుణాలు కావాలని రైతులు తిరుగుతున్న పట్టించుకోవటం లేదని ఫలాలు వారిని తీసుకొని రా అని చెప్పి చెబుతున్నారని ఇప్పటికైనా ఈ యొక్క విషయాన్ని మార్చుకోకపోతే రైతుల అందరితో కలిసి సొసైటీ ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు మండల కేంద్రంలో జరిగిన రైతుల సమావేశంలో



ఆయన పాల్గొని ప్రసంగించారు యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్ము నాగేశ్వరరావు రావిండ్ల సుందరయ్య మందుల వెంకన్న మందుల చిరంజీవి వెంకటేష్ రాములు ప్రభాకరు మధు రాజేషు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ను ముట్టనించిన అంగన్వాడి ఉద్యోగులు



**మణుగూరు సెప్టెంబర్ 20 (మనం న్యూస్) :**అంగన్వాడి టీచర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మణుగూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి అంగన్వాడి టీచర్ల ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోళనలో భాగంగా నేడు బుధవారం నాడు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని అంగన్వాడీలు మినీ అంగన్వాడీ, ఆయాలు బుధవారం ఉదయం ఏఐటీయూసీ సిఐటియు నాయకత్వంలో ముట్టడి చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ సీఐటీయూ జిల్లా నాయకులు వేల్పుల మల్లికార్జున్ గద్దల శ్రీనివాసరావు, అక్కి నరసింహారావులు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ ఆయాల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి టీచర్లను పర్మినెంట్ చేయాలని ,కనీస వేతనం 26000 చెల్లించాలని ,ఎక్స్గ్రేషియా 10 లక్షలు అంగన్వాడి టీచర్లకు. ఐదు లక్షలు అంగన్వాడీ ఆయాలకు. ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి అరుణ, శ్యామల, విజయ కుమారి, అరుణ ,ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.ఐ ఎఫ్ టి యు నాయకుల మద్దతు ప్రకటించారు.

# బిఆర్ఎస్ నాయకుల కపట ప్రేమను స్వీకరించొద్దు!

**- తెదేపా ఓట్ల కోసమే చంద్రబాబు అరెస్టును ఖండన**
**- తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆరేం రామయ్య**



**ఏన్కూరు, సెప్టెంబర్ 20(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేయడాన్ని అధికార పార్టీ సానుభూతి ఓట్లను పొందేందుకు బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఖండిస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ ఉపాధ్యక్షులు ఆరేం రామయ్య విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గెలుపు కోసం సీఎం కేసీఆర్ ఆర్థికంగా సహకారం అందించారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి అక్రమ అరెస్టును కేసీఆర్, కేటీఆర్ ఖండించకపోయిన తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, సీమాంధ్ర ప్రజల ఓట్ల కోసం కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు సానుభూతి తెలుపుతున్నారన్నారు. దేశంలో ఉన్న ముఖ్యమంత్రులు అందరూ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు మద్దతు తెలిపారని, కానీ తెలంగాణ సీఎం కేసీఆర్ చంద్రబాబును శత్రువుల చూస్తున్నాడన్నారు. చంద్రబాబు తయారు చేసిన నాయకులు కావాలి, ఓటర్లు కావాలి కానీ చంద్రబాబు వద్దా అని ప్రశ్నించారు. క్రిందిస్థాయి నాయకులు, తెలుగుదేశం పార్టీ ఓట్ల కోసమే కపట ప్రేమను నటిస్తున్నారని, చంద్రబాబు అభిమానులు ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఈ కపట ప్రేమను స్వీకరించొద్దని విజ్ఞప్తి చేశారు. 40 ఏళ్లుగా అవినీతి మరక అంటకుండా రాజకీయాల్లో కొనసాగుతున్న చంద్రబాబు ఆంధ్రాలో మళ్లీ అధికారంలోకి వస్తాడని భయపడిన జగన్ కుట్ర పన్ని తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని రామయ్య మండిపడ్డారు. చంద్రబాబుకు ప్రజల మద్దతు ఉన్నంతకాలం రాజకీయంగా దెబ్బతీయడం ఎవరికి సాధ్యం కాదని, త్వరలో విడుదలై రాబోయే ఎన్నికల్లో ఏపీకి సీఎంగా పదవి చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్‌సిడబ్ల్యూఏ 11 వేజ్ బోర్డు సింగరేణి ఉద్యోగులకు 23 నెలల ఏరియర్స్ చెల్లింపుకు ఏర్పాట్లు పూర్తి

**– జిఎం పర్సనల్ ఐఆర్ పిఎం బి హనుమంతరావు**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 20 (మనంప్రతినిధి) :** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ ఆదేశాల మేరకు ఎన్‌సిడబ్ల్యూఏ 11 వేజ్ బోర్డు పెరిగిన వేతనాల యొక్క 23 నెలల ఏరియర్స్ అనగా 2021 జూలై నుండి 2023 మే 31 వరకు ఈనెల 21 వ తేదీన ఉద్యోగులందరికి చెల్లించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిఎం పర్సనల్ ఐఆర్ పిఎం బి హనుమంతరావు తెలిపారు . అయితే ఈ ఏరియర్స్ ఉద్యోగులకు చెల్లించే క్రమంలో వాటికి సంబంధించి చట్టబద్ధవె ైనటువంటి మినహాయింపులైనటువంటి సిఎంపిఎఫ్–12 శాతం, పెన్షన్– 7శాతం, ఆదాయపు పన్ను (వారి వారి వ్యక్తిగత ఆదాయ పన్ను పరిధులను అనుసరించి 5 శాతం నుండి 30 శాతం పై చిలుకు) సిపిఆర్ఎంఎస్ సభ్యత్వ చందా (బకాయి ఉన్న వారికి) మరియు ఉద్యోగులకు సంబంధించి మరే ఇతర వ్యక్తిగత రికవరీ ఉన్నా కూడా వాటన్నింటినీ కూడా మినహాయించి ఏరియర్స్ చెల్లించడం జరుగుతుందని ఇంతకుమునుపే సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని జిఎం హనుమంతరావు తెలిపారు.ఆదాయపు పన్ను లెక్కింపుకు సంబంధించి ఉద్యోగుల యొక్క 2023–24 ఆర్థిక సంవత్సర ఆదాయంకు ఇప్పుడు ఎరియర్స్ ద్వారా వస్తున్నటువంటి ఆదాయం కలుపుకొని వచ్చే మొత్తానికి ఆదాయపు పన్ను లెక్కించబడుతుంది అని ఉద్యోగులు గమనించాల్సిందిగా కోరడమైనది. అదే విధంగా ఎన్‌సిడబల్యూఏ– 11 వేజ్ ఏరియర్స్ పొందబోతున్న పెద్ద మొత్తాన్ని ఉద్యోగులు వివిధ రకాలైనటువంటి జాతీయ ప్రభుత్వ పొదుపు పథకాలలో జమ చేసుకొని తద్వారా వచ్చే ఫలితాలని సద్వినియోగపరుచుకోవాలని డైరెక్టర్ పర్సనల్ %డ% ఫైనాన్స్ శ్రీ ఎన్ బలరామ్, ఐఆర్ఎస్ గారు తెలిపారు. కనుక ఉద్యోగులు మరియు



కార్మిక సంఘ నాయకులు అందరూ కూడా ఈ యొక్క ఆర్థిక సంవత్సరంలో రక్షణతో కూడిన ఉత్పత్తి మరియు ఉత్పాదకత లక్ష్యాలనుసాధించటం లో సమిష్టి కృషితో అత్యుత్తమ సామర్థ్యాన్ని కనబరిచి తద్వారా కంపెనీ లక్ష్యాన్ని చేరుక విధంగా దోహదపడాలని జిఎం పర్సనల్ ఐఆర్ పిఎం బి హనుమంతరావు విజ్ఞప్తి చేశారు.

# మహిళా బిల్లు పట్ల కల్వకుంట్ల కవిత కు అభినందనలు తెలిపిన కోనేరు సత్యనారాయణ (చిన్ని)



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 20 (మనంప్రతినిధి) :** భారతదేశ మహిళల చిరకాల వాంఛ అయినటువంటి 33 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు ఆమోదం తెలిపేందుకు నిర్విరామ కృషి చేసినటువంటి కల్వకుంట్ల కవితను కలిసిన బిఆర్ఎస్ నాయకులు కోనేరు సత్యనారాయణ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసారు. 2014లోనే చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ సీఎం కెసిఆర్ నాయకత్వంలో అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా గత మార్చిలో జరిగినటువంటి మహిళా దినోత్సవం సందర్భంగా కల్వకుంట్ల నాయకత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదిక వద్ద దేశంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో దీక్ష చేపట్టడం ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి విజయం సాధించారని కోనేరు కవితను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ ను కలిసి ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోనేరు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలి అనిమెడికల్ ఆఫీసర్ కి సమ్మె నోటీసు అందజేసిన ఆశ వర్కర్లు

**మధిర, సెప్టెంబర్ 20(మనం న్యూస్):**ఆశా వర్కర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మధిర పీహెచ్సీలో మెడికల్ ఆఫీసర్లకు ఈనెల 25 ఆశా కార్మికులు సమ్మె చేస్తున్నామని, సమ్మె నోటీసుని అందజేశారు.ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ ఆశా కార్మికులు గత 32 సంవత్సరాల నుండి గిరిజన ప్రాంతాలలో 18 సంవత్సరాల నుండి మైదాన ప్రాంతాల్లో పనిచేస్తున్నారని, అంతేకాకుండా గ్రామాలలో అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చే మందులను ప్రజలకు అందించడంలో ఆశా వర్కర్ల కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు. ఆశా వర్కర్ల కీలకపాత్ర పోషించి డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అనే ఆశ వర్కర్లకు అవార్డు ప్రకటించింది అన్నారు. ఆశా వర్కర్లకు ఇంత పని చేస్తున్నా 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం లేదని అనేక ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు.ఆశాలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18 వేల రూపాయలకు పెంచాలని ఫిక్స్ వేతనం ఇవ్వాలని, పారి దాచుకొని లేని అదనపు పనులను చేయించి రాదని, టీవీ స్పీటం డబ్బాలను ఆశాలతో చేయించే పనులను రద్దు చేయాలని, బేబీ లెప్రసీ కంటి వెలుగు తదితర



పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఆశాలకు పనిభారం తగ్గించి చాప్చార్జ్ విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న పి ఆర్ సి ని ఏరియాస్ ని వెంటనే విడుదల చేయాలని, కేంద్ర చెల్లించిన కరోనా రిస్క్ అలివేషన్స్ నెలకు 1000 చెప్పిన 16 నెలల బకాయి డబ్బులు వెంటనే విడుదల చేయాలని అన్ని రకాల సిస్టర్లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వమే సప్లై చేయాలని, క్వాలిటీతో కూడిన యూనిఫామ్ను అందించాలని, కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అధికార వేదికలను అరికట్టాలని, ఆశాలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో సిజరన్స్ చేయాలని, నగర ప్రభుత్వ ఆసుపత్రికి గైకాల లిస్ట్ ఇవ్వాలని తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, లేని ఆడలా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళి, ఆశా వర్కర్లు లక్ష్మి, నిర్మల, లీల, వసంత, జ్యోతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదానం ప్రారంభం



**కారేపల్లి, సెప్టెంబర్ 20, (మనం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండ గ్రామంలో రెండో వార్డులో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలో భాగంగా తొమ్మిది రోజులపాటు నిత్యాన్నదానం కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ప్రారంభించారు. వార్డు మెంబర్ బాలునాయక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదటిరోజు డాక్టర్ పోలగాని శ్రీనివాస్ దంపతులు, సురేందర్ మనియార్ దంపతులు ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదానం ఏర్పాటు చేసిన డాక్టర్ శ్రీనివాస్, సురేందర్ మనీయార్ కు రెండో వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్ వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆదివాసి గిరిజన సెల్ మండల అధ్యక్షుడు వాంకుడోతు గోపాల్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు దేగల ఉపేందర్ యాదవ్, మర్సకట్ల రోశయ్య, గ్రామ పెద్దలు జర్పుల లాలు నాయక్, బానోతు రవి నాయక్, రామ్ సింగ్ పర్షియా, సెట్ రామ్, భావుసింగ్, యువకులు వీర భార్గవ్, అఖిల్, ఉదయ్, కుటుంబరావు, విష్ణు, హర్ష, ఇంద్రజిత పాల్గొన్నారు..

# 24న రాచమల్ల ఉపేందర్ కు అభినందన సభ



**ఖమ్మం, సెప్టెంబర్ 20 :** కీర్తి పురష్కారం పొందిన ప్రముఖ కథా రచయిత రాచమల్ల ఉపేందర్ కు ఈ నెల 24 న అభినందన సభ నిర్వహిస్తున్నట్లు అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం అభినందన సభ వాల్ పోస్టర్ ను అవిష్క రించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖమ్మం విడివోస్ కాలనిలో ఉన్న సర్వజ్ఞ పాఠశాలలో 20న సాయంత్రం 5 గంటలకు సభ జరుగుతుందని, ముఖ్య అతిథులుగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్వీ నాగేందర్ కుమార్, ఉరిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఉరిమళ్ల సునంద, ప్రముఖ కవులు కన్నెగంటి వెంకటయ్య, సయ్యద్ షఫీ, కొల్లు వెంకటేశ్వర రావు, ప్రముఖ రచయిత్రి ఫణిమాధవి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహితీ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. పోస్టర్ అవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ కవి సయ్యద్ షఫీ, సీనియర్ జర్నలిస్ట్ కొమిరే వెంకటేశ్వర్లు(కె. వి) , మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విహే లో బ్యాంకు లోన్ ల గురించి అవగాహన సదస్సు

**ఖమ్మం :** వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో గురుదక్షిణ క్యాంపస్ నందు గత ఐదు బ్యాచులుగా మగ్గం వర్క్స్ శిక్షణ పొందినటువంటి యువతులందరికీ బ్యాంకు లోన్ గురించి అవగాహన సదస్సును నిర్వహించారు . ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీ హనుమంత రెడ్డి , స్వావలంబి భారత్ అభియాన్ రాష్ట్ర బాధ్యులు శ్రీ ఆలూరి లు ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు . ఈ సందర్భంగా ముఖ్యఅతిథి శ్రీ హనుమంత రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో శిక్షణ తీసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగడానికి బ్యాంకింగ్ లోన్లు ఎంతో సహకరిస్తాయని , అవి చాలా సరళంగా ఉంటాయని , వారి కావాల్సినటువంటి సహాయ సహకారాలు అందిస్తామని , అతి తక్కువ వడ్డీతో ఈ లోన్లు తీసుకోవచ్చని తెలిపారు . మరో అతిథి శ్రీ ఆలూరి మాట్లాడుతూ వివిధ బ్యాంక్ ల ద్వారా మహిళ వ్యాపారస్తులకు ముద్ర లోన్స్ ద్వారా 50 వేల నుండి 5 లక్షల వరకు లోన్స్ తీసుకోవచ్చని ,



వాటికి రకరకాల సబ్సిడీలు ఉంటాయని , సక్రమంగా తిరిగి చెల్లిస్తే బ్యాంకుల వాళ్ళు ఇంకా ఎక్కువ లోన్స్ ఇచ్చే అవకాశాలుంటాయని తెలిపారు . వీహే సంస్థ డైరెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ భారత దేశంలో మహిళలు పూర్తిగా ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడు దేశం పురోగమిస్తుందని తెలిపారు . త్వరలో లోన మేళాను నిర్వహిస్తామని అన్నారు . ఈ కార్యక్రమానికి ఖమ్మం యూనియన్ బ్యాంక్ మేనేజర్లు చంద్రశేఖర్ మరియు వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సెన్స్ బాధ్యులు సీతారాం బాబు , చంద్రశేఖర్ , మాధవి , అనురాధ , రాగిణి , రాముడు , శ్రీలత పాల్గొన్నారు .

# సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళ్లు

**- వసతుల లేమితో విద్యార్థినుల అవస్థలు - ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని వైనం**




**కల్లూరు సెప్టెంబర్ 20( మనం న్యూస్ ):** సంక్షేమ హాస్టల్ లు సంక్షోభంలో ఉన్నాయని, వసతులలేమితో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అవస్థలు పడుతున్న పట్టించుకోని ఉన్నతాధికారుల తీరు మండలంలో గిరిజన బాలికల సంక్షేమ వసతి గృహంలో చోటుచేసుకుంది. భద్రతాభావంతో ఉండవలసిన సంక్షేమ హాస్టల్లో వసతుల లేమి ఏర్పడటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటన పిల్లల తల్లిదండ్రులలో ఆందోళన రేకెత్తిస్తుంది. 125 మంది విద్యార్థులు ఉన్న వసతి గృహం నందు పదమూడు బాత్రూం లు ఉన్నాయి. కానీ దాదాపు అన్ని బాత్రూంలకు తలుపులు లేకపోవడంతో బాలికలు స్నానాలు చేయుటకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. భద్రత కలిగిన కాంపౌండింగ్ వాల్ ఎత్తు తక్కువగా ఉండటంతో రాత్రి వేళలో అపరిచితులు లోపలికి వచ్చే ప్రమాదం ఉంది. అనుకోని దుర్భరమైన దురదృష్టకరమైన సంఘటన లు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయి. ఆడపిల్లలకు భద్రత లోపించే అంశం అయినప్పటికీ ఉన్నత అధికారులు ఎందుకు దృష్టికి పెట్టట్లేదని అన్నారు. మౌలిక వసతులు లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. హాస్టల్ ముఖద్వారం పాడైపోవడంతో దానిని మరమత్తులు చేయించడానికి నిర్లక్ష్యం ఎందుకన్నారు. దోమల కాటు నుండి పిల్లలను సంరక్షించేందుకు డార్మెటరీ కి దోమల మెస్ ఏర్పాటు చేయాలని, 2010 లో ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ కావడంతో పదే పదే రిపేర్లకు వస్తుందని, దీంతో మంచినీటి సౌకర్యానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థినుల భద్రతకు ఏర్పాటుచేసిన నిఘా నేత్రాలు కూడా పాడైపోయాయని తెలిపారు. పలు అంశాలపై ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థినిల పరిస్థితిపై వార్డెన్ విజయనిర్మలను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గత రెండు నెలల క్రితమే డిస్టిక్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కూడా దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. పిల్లల సంరక్షణ కోసం మౌలిక వసతులపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ



ఇంతవరకు ఎందుకు స్పందించలేదని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ హాస్టల్లో మా పిల్లలకు భద్రత ఉంటుందని నమ్మి పంపిస్తే ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వహిస్తూ పిల్లల భద్రతను గాలికి వదిలేయడం దురదృష్టకరమని అన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కోరారు. రెండు నెలల క్రితం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన గాని పట్టించుకోని అధికారులు ఎప్పటికీ స్పందిస్తారో వేచి చూడాల్సిందే...



# సుతారీలకు మోటార్ సైకిళ్ళు ప్రకటించి ఏడాది

**- ప్రకటనలకే పరిమితమైన సీఎం కేసీఆర్ వరాలు**

**ఇల్లందు బుధవారం,సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** ఇల్లందు పెట్రోల్ బంక్ బిల్డింగ్ అడ్డా లో బుధవారం బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కామా నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నాగరాజు పాల్గొని మాట్లాడుతూ.ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రకటించిన సుతారీల మోటార్ సైకిళ్ళ కోసం చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి: సీఐటీయూగత సంవత్సరం ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా సుతారీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండి మోటార్ సైకిళ్ళు మంజూరు చేస్తానని ప్రకటించి సంవత్సరం గడుస్తున్న నేటి వరకు ఇవ్వలేదని మోటార్ సైకిల్ కోసం రేపు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి మోటార్ సైకిల్ దరఖాస్తులు కలెక్టర్ కి సమర్పించనున్నట్టు సిఐటియు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ కూకట్ల శంకర్ తెలిపారు. సుతారీలకు ప్రకటించిన మోటార్ సైకిల్లు అందని ద్రాక్షాల మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సుతారి వెల్ఫేర్ బోర్డు నుండి బిల్డింగ్ కార్మికులకు ముఖ్యమంత్రి ప్రకటించిన మోటార్ సైకిల్ లను సత్వరమే అందించాలని 50 ఏళ్లు నిండిన బిల్డింగ్ కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని బిల్డింగ్ అడ్డాల పైనత్రాగునీటిసౌకర్యం ,మరుగుదొడ్లు, రెస్ట్ షెడ్లు



నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మన్యం మోహన్ రావు సామియా నాయక్ సుగుణ ,వెంకన్న, రాజు, మహేష్ ,కుమార్, జానీ ,పాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**ఖమ్మం , సెప్టెంబర్ 20(మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు దొడ్డ అరుణ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి , కేకు కట్ చేసి , టపాసులు కాల్చి , స్వీట్లు పంచడం జరిగింది . అనంతరం వారు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్సభలో ప్రవేశ పెట్టి 33 శాతం రిజర్వేషన్ బిల్లుపై ఆమోదముద్రకు అంగీకరించిన కేబినెట్కు మరియు ప్రధాని మోదీకి మహిళాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . భారత్లో సనాతనంగా మహిళ అంటే శక్తి స్వరూపిణిగా భావిస్తారని , మూడు దశాబ్దాల కల సాకారమయ్యేయిందని , నూతన పార్లమెంట్లో తొలి బిల్లు ఇదేనని , నారీశక్తి వందన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందని పేర్కొన్నారు . మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రభారీ సీనియర్ నాయకులు గెంటాల విద్యాసాగర్ రావు , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా” శీలమ్ పాపారావు , జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి , జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పమ్మి అనిత , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దొడ్డ భవాని , సీనియర్ మహిళా



మోర్చా నాయకురాళు కనమర్లపూడి పద్మ , జిల్లా కార్యదర్శి నీలిమ , దళిత మోర్చా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ , జిల్లేల నాగరాజు , జిల్లా అదికారప్రతినిధి దనియాకుల వెంకటనారాయణ , రేగాన్ , కనమర్లపూడి ఉపేందర్ , గోలి ఫణి కుమారి , సుగుణ , నాగలక్ష్మి , నాగమణి ,గజ్జెల శ్రీనివాస్ , వీరస్వామి మరియు జిల్లా నాయకులు నాయకురాళు ళ పాల్గొన్నారు .

## శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయం నందు వెండి శంఖం వితరణ



**మధిర, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) :**మధిర మెయిన్ రోడ్ లో గల శ్రీ సిద్ధి వినాయక దేవాలయ స్వామి వారికి వెండి శంఖం ను రాళ్ల బండి వెంకటసుబ్బయ్య సిద్ధాంతి భారద్వాజస గోత్రం జ్ఞాపకార్థం వారి సతీమణి రాళ్ల బండి నిర్మల చే బుధవారం వినాయకుడి గుడి నందు చైర్మన్ బాణాల శంకరాచారి ఆధ్వర్యంలో పూజారి రవి శాస్త్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాళ్ల బండి నిర్మల వారి కుమారులు రాళ్ల బండి రామకృష్ణశాస్త్రి ధర్మపత్ని బాలత్రిపుర సుందరి, రాళ్ల బండి చంద్రశేఖర్ శర్మ ధర్మపత్ని రమా కల్యాణి, రాళ్ల బండి దేవి ప్రసాద్ ధర్మపత్ని సాయి లక్ష్మి, పూజారి రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీనివాసరావు ,తదితర భక్తులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**ఏన్కూరు, సెప్టెంబర్ 20(మనం న్యూస్):** పోషణ వారోత్సవాల్లో భాగంగా గర్భిణీలు, బాలింతలకు చిరుధాన్యాలపై ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటమ్మ అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని జన్నారం అంగన్వాడి కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పాలు, పండ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరస్వతి, రాధా, పార్వతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 23న మణిపూర్ మరణకాండ, దేశ రాజకీయ ముఖచిత్రం సెమినార్

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్**

**నేలకొండపల్లి, మనం న్యూస్, సెప్టెంబర్20 :**ఈనెల 23, 24 తేదీలలో ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో జరిగే భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను, ఈ సందర్భంగా ప్రారంభం రోజున మణిపూర్ మారణకాండ దేశ రాజకీయ ముఖచిత్రం అనే అంశంపై జరిగే సెమినార్ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం మండల అధ్యక్షుడు రాసాల నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సెమినార్కు అతిథులుగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరావు, యుసిఎస్ఓ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిబండ్ల దీపక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్, డివైఎఫ్ఐ యంగ్ వుమెన్ రాష్ట్ర కన్వీనర్ పఠాన్ రోషిని ఖాన్, మద్దాల ప్రభాకర్ హాజరుతున్నట్లు ఆయన తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రావులపాటి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కేవీ రామిరెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి బొడ్డు మధు, నాయకులు నరసింహారావు, శ్రీనివాస్, నాగేంద్రబాబు, మారుతి సూర్యనారాయణ, నగేష్ తదితరుల్ను పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, సెప్టెంబర్ 20(మనం న్యూస్):** మండలంలోని పలు గ్రామాల్లో ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పర్యటించారు. ముందుగా రామచంద్రా పురంలో గణేషుడిని దర్శించు కున్నారు. గ్రామస్థులతో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు, అలాగే రామచంద్రాపురం నుంచి లింగాలపల్లి గ్రామానికి కలిపుతూ జరిగే రోడ్డు పనులను పరి శీలించారు. కొమ్మగూడెం గణేషుడిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దమ్మపేట మండల కేంద్రానికి చెందిన ధర్మేంద్ర ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మల్కారంలో గణేషుడిని దర్శించుకొని గ్రామస్థులతో ఆత్మీయంగా గడిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, పోలిమెట్ల రవి,మన్నెం అప్పారావు,సర్పంచ్ లు ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,సోయం రాజేశ్వరి రాజు బాబు,రూప సింగ్, దమ్మపేట ఉప సర్పంచ్ దారా యుగంధర్, దమ్మపేట టౌన్ ఆఖి పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు,పానుగంటి చిట్టి బాబు,నవీన్,అబ్దుల్ జిన్నా,సత్య,అయ్యప్ప, రవి,గణేష్,ప్రసాద్,తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను పంపిణీ చేసిన మద్ది శ్రీనివాస్ రెడ్డి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 20 (మనం న్యూస్ ):** మండల పరిధి లోని తిప్పారెడ్డిగూడెం, అజ్మీర తండా, పాతర్లపాడు గ్రామ పంచాయతీలలో ' గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రోగ్రాంలో భాగంగా కాంగ్రెస్ ఆరు సూత్రాల గ్యారెంటీ కార్డులను, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి , రాష్ట్ర చార్జి షీట్ కమిటీ సభ్యులు డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ వివిధ డిక్లరేషన్లతో కూడిన కరపత్రాలను, గ్యారంటీ కార్డులను ఆయా గ్రామాల పెద్దలతో ప్రారంభించారు. అనంతరం గ్రామాలలోని మహిళలకు గ్యారంటీ కార్డులను అంద జేశారు. ఈ సందర్భంగా మద్ది మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపల గ్యారెంటీ కార్డులోని ఆరు అంశాలను తప్పనిసరిగా అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగండ్ల శ్రీనివాసరావు, అజ్మీర తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు రవి నాయక్, కిసాన్ సెల్ మండల పార్టీ అధ్యక్షులు బాజా సత్యనారాయణ , ఎన్ఎస్యు ఐ జిల్లా కార్యదర్శి హరినాథ్ నాయక్ , బండి రామారావు, సంగు లక్ష్మయ్య, తాతా నాగేశ్వరరావు, తమిర ఉపేందర్ రెడ్డి, పెద్ద రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ నేలమర్రి రాములు, మండల యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ సైదులు, పిడమర్తి రాజేష్ , సోషల్ మీడియా నాయకులు బొడ చందు నాయక్, ఏనుగు సాగర్ రెడ్డి, వేల్పుల నవీన్ , వేల్పుల చిరంజీవి, శ్రీను, జాని పాష, బోయిన శివ, రవి, చీకటి వినోద్, ఆవుల సందీప్, మల్లారపు చిరంజీవి గౌడ్, ముధరగొల రామ కృష్ణ , మదార్ సాహెబ్, వార్డ్ సభ్యులు జానంటి శ్రీను, ఛిజి వీరబాబు, సుంకరి వెంకన్న, రమేష్ నాయక్, శ్రీను నాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కార్యకర్తల సమ్మెకు ఎంఎల్ఏ మద్దతు

**భద్రాచలం, సెప్టెంబర్ 20( మనం న్యూస్ ):** గత పది రోజులుగా భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్ నందు, దుమ్ముగూడెం మండలం, చర్ల మండలం కేంద్రాలలో దీక్షలు చేస్తున్నటువంటి అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం కార్యక్రమాల్లో భద్రాచలం శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయం కి వచ్చి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు పోదేం వీరయ్య వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని తప్పక వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. అంగన్వాడి కార్యకర్తలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కి లేఖ రాశారు.



## నిర్వాసితులను బెదిరించి ఎకౌంటు లో డబ్బులు జమ చేయడం సరికాదు

### రైతులతో కలెక్టర్ చర్చించి భూమి ధర నిర్ణయం చేయాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు

**బోనకల్, సెప్టెంబర్ 20(మనం న్యూస్):** నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని అందుకు రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించి ధర నిర్ణయం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు నిర్వాసితుల ఉద్యమ కన్వీనర్ తకేళ్ళపాటి భద్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామం లో జిరిగిన నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి భూ నిర్వాసితులు సమావేశంలో రాంబాబు, భద్రయ్య మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు రైతులతో చర్చలు జరిపి సానుకూలంగా ఒప్పించాలి కానీ బలవంతం చేయడం, కోర్టు లో డబ్బులు డిపాజిట్ చేస్తామని, కోర్టు లో నుంచి డబ్బులు తీసుకోవడం బహు కష్టం అని బెదిరించి ఎకౌంటు, పాస్ పుస్తకాలు నకళలు వసూలు చేయడం సరికాదని అన్నారు. జిల్లా కలెక్టర్ ధర నిర్ణయం చేయాల్సి ఉంటుంది అని అలా కాకుండా గ్రామానికి ఒక్క ధర చెప్పి రైతులను మోసం చేయడం జరుగుతుందన్నారు. భూ నిర్వాసితులు న్యాయమైన ధర నిర్ణయం జరిగే వరకు తాము అండగా ఉంటామన్నారు.



## ఎమ్మెల్యేకు అంగన్వాడీల వినతి

**దమ్మపేట, సెప్టెంబర్ 20(మనం న్యూస్) :** సమస్యలను పరిష్కరించాలని అశ్వరావుపేట నియోజకవర్గం లోని సిబ్బంది ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి, మంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





## హస్నాబాద్ గ్రామంలో అన్నదానం

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 20 (మనం న్యూస్) :** మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఆధ్వర్యం లో కొవ్వూరు సందీప్ రెడ్డి సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హస్నాబాద్ గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది అతి పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది తెలుపుతున్నాము. ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా కృషివంచన లేకుండా శ్రమించిన . ఈ కార్యక్రమాన్ని ఆనంద్ కృష్ణ నాగరాజు, సంక రాజు, మల్యాల అభిషేక్, కాషోళ్ల కృష్ణ, మిగతా యువత సభ్యులకి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి పెద్దలుగా విచ్చేసినటువంటి కొవ్వూరు సత్తిరెడ్డి కి, బండారు సత్తిరెడ్డి కి, కొత్త వెంకన్న గారికి, మొటపోతుల శీను కి, మాగి బాలకృష్ణ కి, పల్లి శ్రీనివాస్ కి, టైలరనగయ్ కి, పల్లి ప్రణయ కి, మాగి లక్ష్మణ్ కి, సంక భాస్కర్ గకి, సంక పుల్లయ్య గారికి, కోవూరు వెంకట్ రెడ్డి కి, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన సర్పంచ్ కి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు



## అంగన్వాడి కార్యకర్తలకు కాంగ్రెస్ సంఘీభావం

**మధిర, సెప్టెంబర్20(మనం న్యూస్):** మధిర తాసిల్దార్ కార్యాలయం ఎదుట గత పది రోజులుగా సరైన వేతనం నిర్ణయించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆరోగ్య భద్రతపథకం వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావంనీ మదిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు, మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమణా నాయక్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, ఐలూరి సత్యనారాయణరెడ్డి, ఎస్ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు పగిడిపల్లి డేవిడ్, పుట్టా పుల్లారావు, ఆదిములం శ్రీనివాస్ తదతరులు తెలియజేశారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, గృహ లక్ష్మి పథకం వర్తింపజేయాలి...

### టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుంజా వెంకటేష్...

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 20( మనం న్యూస్) :** జర్నలిస్టుల కోటాలో ఇళ్ల స్థలాలు, గృహలక్ష్మి పథకం ఇవ్వాలని, టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ తరపున బుధవారం తాసిల్దార్, ఎంపీడీవో కు యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుంజా వెంకటేష్ వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో అన్ని కులాలు ఉంటాయని, గిరిజనులే కాకుండా గిరిజనేతర్లు జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని, జర్నలిస్టులో మొత్తానికి కులాలు తేడా చూడకుండా, ఇళ్ల స్థలాలు, గృహలక్ష్మి పథకం జర్నలిస్టుల ప్రత్యేక కోటాలో కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉబ్బన వెంకటేశ్వర్లు,ఆకుల శివ, ఈలప్రోలు వీరరాఘవులు, కొర్స శ్రీరామ్ మూర్తి,చిలుకూరి వెంకటరెడ్డి,డి నాగేశ్వరరావు,సున్నం వెంకటేష్,షేక్ పాషా,కూరం సురేష్,వేముల రాకేష్,ఆట్ల పాపారావు పాల్గొన్నారు.





## జ్వరంతో 9 సంవత్సరాల బాలిక మృతి



**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్) :** జ్వరంతో బాలిక మృతి చెందిన సంఘటన ఆళ్లపల్లి మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది, స్థానికులు తెలిపిన గ్రామ ప్రకారం ఆళ్లపల్లి గ్రామానికి చెందిన సన శ్రీ (9) సంవత్సరాలు నాలుగు రోజుల క్రితం జ్వరం రావడంతో తల్లి తండ్రు స్థానిక ఆర్ఎంపి వైద్యుని వద్ద వైద్యం అందించారు , ఐనా జ్వరం తగ్గకపోవడంతో మంగళవారం స్థానికంగా ఉన్న పీహెచ్సీలో వైద్యం అందించగా వైద్యులు పరీక్షించి మందులు అందించారు. దాంతో కుటుంబ సభ్యులు అదే రోజు ఇంటికి తీసుకెళ్లారు .బుధవారం కూడా జ్వరం ఎంతకి తగ్గకపోవడంతో, మెరుగైన వైద్యం కోసం , ఆర్టీసీ బస్సులో కొత్తగూడెం తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో సనశ్రి ఆరోగ్యం పూర్తిగ క్షీణించి, కల్లుతిరిగి, సోయిలేకుండా ఉండడంతో , ఆస్పత్రికి తరలించగా సన శ్రీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## వనమా ఇల్లు ముట్టడి చేసిన అంగన్వాడీ లు



**పాల్వంచ, సెప్టెంబర్ 20 ( మనం న్యూస్) :** ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ లు గత 10 రోజులుగా చేస్తున్న సమ్మె నేపథ్యం లో జిల్లా లో ఎమ్మెల్యే ల ఇంటి ముట్టడి కార్యక్రమాలు లో భాగంగా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా ఇంటిని బుధవారం ముట్టడించారు. పోలీస్ లు భారీ స్థాయి లో మోహరించారు. అంగన్వాడీ లు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన ఉధృతి చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే వనమా అందోళన కారులు వద్దకు స్వయంగా వచ్చి అంగన్వాడీ ల సమ్మె నాయం ఆయనదని, మంత్రి సత్యవతి రాథోడ్ తో మాట్లాడి రెండు రోజులలో సమ్మె విరమణ కు జోక్యం చేసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వ దమనకాండ సరైనది కాదని, సీఎం కెసిఆర్ జోక్యం చేసుకుని అంగన్వాడీ ల సమస్యలు పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ , సీఐటీయూ జిల్లా బాద్యులు గోనె మణి , విజయ , పద్మ , భారతి , మాదవి , రూప , సునీత, రాజ్యలక్ష్మి , సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు , ఎండి యూసుఫ్ , సిపిఎం ,పట్టణ కార్యదర్శి దొడ్డ రవి , వీరన్న , తదితరులు పాల్గొన్నారు

## ముక్తార్ పాష జీవితం ఆదర్శప్రాయం



**ఇల్లందు, సెప్టెంబర్ 20(మనం న్యూస్):** ఐఎఫ్టియు జాతీ య ప్రధాన కార్యదర్శి ఎస్కే.ముక్తార్ పాష జీవితం ఆదర్శప్రాయమని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖమ్మం-వరంగల్ జిల్లాల ఏరియా నాయకులు జె.సీతారామయ్య కొనియాడారు. సెప్టెంబర్ 24 నుండి సెప్టెంబర్ 30 వరకు ఆయన మూడవ వర్ధంతిని సభలను జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏరియా కమిటీ ప్రచురించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.రాసు ద్దీన్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్,ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి బి.రామ్సింగ్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎ.సాంబ, కొండపల్లి శ్రీనివాసు, రావూరి ఉపేందర్ రావు,బిఎన్ కాంతారావు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిక



**అశ్వాపురం, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** మొండికుంట గ్రామం పంచాయతీలో కాంగ్రెస్ట్ నుంచి సుమారు 60 బిఆర్ఎస్‌లో చేరాయి. వారికి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గులాబీ కండువా కప్పి పార్టీ లోకి స్వాగతించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు, తొలిత బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు, కెసిఆర్ కాలనీ ప్రారంభించారు.

## అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ శంకుస్థాపన, ప్రారంభోత్సవం





**ఇల్లందు, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలం లో బుధవారం టేకులపల్లి రామాలయ టెంపుల్ నందు టేకులపల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీలలో సీసీ రోడ్లు , బీటీ రోడ్ల ప్రారంభ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ ప్రారంభించారు. టేకులపల్లి మండలం 9వ మైలు- గ్రామపంచాయతీలోని 9వ మైలు ఆర్‌బి రోడ్డు నుండి కోటల్ల వరకు డి ఎం ఎఫ్ టి నిధుల నుంచి 3 కోట్ల అంచనా వ్యయంతో బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 9వ మైలు గ్రామపంచాయతీలోని డి ఎం ఎఫ్ టి నిధుల నుంచి 25 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్డును ప్రారంభించారు.. మద్రాస్తండా గ్రామ పంచాయతీ లోని డి ఎం ఎఫ్ టి నిధుల నుంచి 1 కోటి రూపాయల అంచనా వ్యయంతో రావులపాలెం నుంచి మద్రాస్ తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మద్రాస్తండాగ్రామపంచాయతీలోని డి ఎం ఎఫ్ టి నిధుల నుంచి 10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్డును ప్రారంభించారు. కొత్త తండా గ్రామపంచాయతీ మాలపల్లి గ్రామంలోని డి ఎం ఎఫ్ టి నిధుల నుంచి 9 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్డును ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 4 కోట్ల 50 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఎంపీపీ భూక్య రాధా, ఇల్లందు మండల జడ్పిటిసి ఉమాదేవి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, జిల్లా నాయకులు బానోత్ రామా నాయక్, కంబంపాటి చంద్రశేఖర్ రావు,మండల అధికార ప్రతినిధి బానోత్ కిషన్ నాయక్, రైతు బందు సమితి అధ్యక్షులు లక్కినేని శ్యామ్,ఎంపీటీసీ జాలాది అప్పారావు, దళపతి శ్రీనివాసరావు, భూక్య పాపా నాయక్, మాలోత్ రాజేందర్,జరుపుల బిచ్చా,కాలే ప్రసాద్ రావు,బానోత్ కృష్ణ,ఉండేటి బసవయ్య, అనంతుల శ్రీను, జాటోత్ నరేష్, బానోత్ రవి,జరుపుల రాజు,,జరుపుల లచ్చు, బానోత్ రవీందర్, జరుపుల సుందర్,దరావత్ బాలాజీ,గుగులోతు కృష్ణ, బుక్య చందర్, సపావత్ రాజేష్,,కుమ్మరి కిరణ్, ముచ్చ జయరాజు, కొట్టే సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ర్యాలీ



**ఇల్లందు, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం ఇల్లందు పట్టణ పరిధిలోని ఏరియా నుండి జగదంబ సెంటర్ మీదుగా ఆమ్ బజార్ నుండి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నాయకుడు ఎన్టీఆర్ విగ్రహం వరకు టిడిపి శ్రేణులు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్రగడ వంశీ, టేకులపల్లి మండల అధ్యక్షులు గుడిపూడి మోహన్ రావు, బయ్యారం మండల అధ్యక్షులు కోటేశ్వరరావు, కామపల్లి నాయకులు గోగినేని సత్యనారాయణ, ఇల్లందు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాంద్ రమేష్ బాబు, లు మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసారని విమర్శించారు. ప్రజాస్వామ్య వాదులందరూ ఈ దుర్మార్గపు చర్యను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు పాలమూరి బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి ఉప్పునూతల రాజేందర్ గౌడ్, కామేపల్లీ మండల నాయకులు, ములకలపల్లి నాగేశ్వరావు, గార్ల నుండి కత్తి సత్యం మేడిపల్లీ దశరద్, పిడమర్తి రమేష్, భయ్యారం నుండి శ్రీహరి,శ్యామ్ తీవరి, వేమూరి సల్మాన్ రాజ్ ,కొబ్బరి శివ, దగ్గుల లింగయ్య,మోహన్ లోద్,గుజా మొగిలి, విరభద్రం, బాబు, దేశవత్ శ్రీహరి,దాసరి గోపాలకృష్ణ,దేవరకొండ నవీన్, పొదిలా శ్యామ్,ఆటో జానీ,వాడ సంజయ్, ముక్కు శ్రీ వెద్, రాందాస్, వాసం వినీత్,మూడ్ కృష్ణ, ఆటో నాగులు, సల్మాన్, భూక్యా అనిల్, బానోత్ జ్యోతి, శాంతి, లత, పూజా, లావణ్య, శిరీష, రమ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆత్మ లింగేశ్వర స్వామి శివ సంకల్పం

### ఆదర్శ మహిళా సేవా సంఘం

**పాల్వంచ, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** పాల్వంచ చింతల్చెరువు ఆత్మ లింగేశ్వర స్వామి శివాయ శివాలయంలో ఆదర్శ మహిళా సేవా సంఘం వారి నిర్వహిస్తున్న కోటి పార్థ శివలింగాలు సేవలో దాదాపుగా లక్ష శివలింగాలు వరకు పూర్తి చేశారు. 18 రోజుల కృషి ఫలితంగా లక్ష దాదాపుగా శివలింగాలు పూర్తి అయినాయి. ఈ మహా సంకల్పంలో ఆత్మీయులు స్నేహితులు భక్తులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల విమల రాహురి ప్రసన్న లింగం నేనే నిర్మల బోండా ఇందిరా ఎం శ్రీదేవి దుర్గ దానం ప్రసన్న బచ్చు హరీష సిహెచ్ శైలజ శ్రీలక్ష్మి గౌరీ సత్యవాణి కొప్పరపు నాగేశ్వరి ఆలయ ధర్మకర్త మచ్చ శీను వెంకటేశ్వర్లు కంచర్ల సర్వే శ్వరావు తదితరులు పాల్గొన్నారు



## అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు సంఘీభావం

**ఇల్లందు, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** ఇల్లందు లో గత 9 రోజులుగా తెలంగాణ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ చేస్తున్న నిరవధిక సమ్మెకు సి పి ఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీల సమ్మె న్యాయ బద్దమైందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు డివిజన్, నాయకులు కోటన్న ,నర్సింహారావు , అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి చిరంచివి పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు భూక్యా శ్యామ్ వారికి మద్దతు తెలియజేశారు.

# మహిళలు పారిశ్రామికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్ళందరికీ ఉపాధి, ఉద్యోగావకాశాలు

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూరు, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** మహిళలు పారిశ్రామికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మహిళలు బాగుపడితేనే దేశం, రాష్ట్రం, కుటుంబం, సమాజం బాగుపడుతుంది. అందుకే సిఎం కెసిఆర్ ను ఒప్పించి, పైలట్ ప్రాజెక్టుగా పాలకుర్తి నియోజకవర్గంలో ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాను. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్ళందరికీ ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మహిళలకు పిలుపునిచ్చారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న పెద్దవంగర, తొర్రూరు, రాయపర్తి మండలాల మహిళలకు తొర్రూరులో సర్టిఫికేట్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి, మహిళలనుద్దేశించి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా బలపడి, బాగు పడితేనే కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం బాగు పడుతుందన్నారు. 5 కోట్ల 10 లక్షల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని పాలకుర్తిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన. మొత్తం 10 వేల మందికి శిక్షణ ఇవ్వటం నా లక్ష్యమన్నారు. మొదటి విడతగా 3వేల మందికి శిక్షణ ఇచ్చి వారికి కుట్టు మిషన్లు, సర్టిఫికేట్లు పంపిణీ చేస్తున్నానన్నారు. శిక్షణ పూర్తి అయిన వాళ్లకు ఈ జూలై నుండి వరంగల్ టెక్స్టైల్ పార్క్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. . ఈ మేరకు ఇప్పటికే వరంగల్ మెగా టెక్స్టైల్ పార్క్ కు చెందిన పారిశ్రామికవేత్తలతో మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకిరాల హరిప్రసాద్ సోమేశ్వరావు మంగళపల్లి రామచంద్రయ్య సురేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ జెడ్పిటిసి శ్రీనివాస్ వివిధ మండలాల సర్పంచ్లు ఎంపిటీసీలు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**గూడూరు, సెప్టెంబర్ 20(మనం న్యూస్) :** గూడూరు మండలంలోని నాయకపల్లి, అయోధ్యపురం, గాజులగట్టు గ్రామపంచాయతీ పరిధిలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆయా గ్రామ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ కమిటీలను, అధ్యక్షులను ఎన్నుకున్నారు. నాయకపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడుగా కడారి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడుగా చీకటి రాములు, ప్రధాన కార్యదర్శిగా తండా శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడుగా రేఖ మురళి ఎన్నికయ్యారు. అయోధ్యపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుగా మొగలగాని ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడుగా బత్తుల వీరన్న, వంగపండ్ల యాకన్న, ప్రధాన కార్యదర్శిగా భీమగాని వీరేశం, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగాభూక్యా అభిరామ్ ఎన్నికయ్యారు. గాజుల గట్టు గ్రామ కమిటీ అధ్యక్షుడుగా ఎలికట్టే వెంకన్న, ఉపాధ్యక్షుడుగా బోడ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కొక్కరకొండ బిక్షపతి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎలికట్టే కార్తీక్ గౌడ్ ఎన్నికయ్యారు. గాజులగట్టు బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు వడ్లకొండ దినేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు భాషికాల ముఖేష్, యూత్ ప్రధాన కార్యదర్శి భాషికాల సాయిబాబు, తాటి మనోజ్, నరేష్, పెనుక శ్రీకాంత్ అను వారిని కూడా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. తీగలవేణి గ్రామ మాజీ ఉపసర్పంచ్ సోలం సతీష్, చాంద్ పాషా, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కమిటీలను మండల పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల సీనియర్ నాయకులు గోపిశెట్టి పెద్ద మల్లయ్య, కంకటి ఉప్పలయ్య, యాదవ రెడ్డి, మండల నాయకులు తండా యాకాంబ్రం, కన్నెబోయిన వెంకన్న, గోపిశెట్టి శ్రీను, కంకటి ముక్తీశ్వర్, ముత్యం రవి గౌడ్, గోపగాని యాదగిరి మరియు గ్రామ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యం

**కురవి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గము అభివృద్ధి చెందాలంటే కేవలం రెడ్యానాయక్ తోనే సాధ్యం అని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ తోటలాలయ్య, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. కురవి మండలం కొత్తూరు జీ గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్యానాయక్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందరికి అందుబాటులో వస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు చేసే కుట్రలు డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో చెల్లవని అన్నారు. అభివృద్ధికి పర్యాయపదం రెడ్యానాయక్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు కట్ల. కరుణాకర్, కట్ల.కృష్ణ, బట్టు.రాములు, బెరబోయిన. సంపత్,రవి,జంగోజు. ప్రసాద్,శివకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ శ్రేణుల ఆర్థిక సాయం

**తొర్రూర్ సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని 1వ వార్డు లో గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ శివరాత్రి వెంకన్న అనే వ్యక్తి మృతిచెందగా, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాలను సారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన, స్థానిక 1వ వార్డు కౌన్సిలర్ బుసాని రాము, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు తూనం శ్రావణ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు వెంకట్ రెడ్డి, రాయిపల్లి రాజు, యువత నాయకులు తుర్పాటి రాంబాబు, వీరమనేని రాజు, సట్ల చంటి, తదితరులు పాల్గొన్నారు

## ఎండ తీవ్రత తో అస్వస్థతకు గురైన అంగన్వాడీలు..





**దంతాలపల్లి సెప్టెంబర్20(మనం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మె10 రోజు కు చేరుకుంది,బుధవారం రోజు పలువురు టీచర్లు హెల్పర్లు ఎండలు తీవ్రంగా కొడుతుండడం తో అస్వస్థతకు గురయ్యారు అంగన్వాడీ టీచర్లు భూక్యా నీల, శాంత, కారుపోతుల సునీత,రజిత,హెల్పర్స్ పంతం వెంకటలక్ష్మి,రమణలు ఎండ తీవ్రత వలన జ్వరము బీపీ సమస్యలతో అస్వస్థతకు గురైనారు దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చేర్పించగా డాక్టర్ చైతన్య వైద్య పరిక్షలు నిర్వహించి వారికి వైద్యసేవలు అందించారు,ఈ సందర్భంగా అంగన్వాడీ లు మాట్లాడుతూ ప్రభుత్వం మా న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోవడం వలన రోజు రోజుకు ఏండా తీవ్రతకుగురై అంగన్వాడీ ఉద్యోగులమైన మేము అస్వస్థ పాలువుతున్నారని అన్నారు,ప్రభుత్వం ఇకనైనా స్పందించి మా సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు,

## అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలి

### పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** తొర్రూరు డివిజన్ కేంద్రంలో గత 10 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారి న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, అంగన్వాడి కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని అన్నారు, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన వెంటనే అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**గూడూరు, సెప్టెంబర్ 20(మనం న్యూస్) :** గూడూర్ మండల పరిదిలో బాలికల ఆశ్రమ పాఠశాల,ఏకలవ్య పాఠశాల స్థల పరిశీలన ,బాలుర ఆశ్రమ పాఠశాల,సివిల్ ఆసుపత్రులను కలెక్టర్ శశాంక సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో గూడూర్ గ్రామములోని కోమురం భీ నగర్ రోడ్డు మరమ్మత్తులు ,గూడూర్ లో మిని క్రీడా మైదానాన్ని, అంగడి స్థలాన్ని కేటాయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చయగా కలేక్టర్ సానుకూలంగా స్పందించారు. మంజూరి కి అదేశించినందుకు వారికి గ్రామసుత్తు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**మహబూబాబాద్, సెప్టెంబర్ :20 (మనం న్యూస్):** తెలంగాణ అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు, ఏఐటియుసి జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీల సమ్మె బుధవారం నాటికి పదో రోజుకు చేరింది.ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చ జరపి అంగన్వాడిలా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమం ల జిల్లా కార్యదర్శులు స్నేహ బిందు ఎల్లారీశ్వరి మంగా మల్లికాంబ ఆండాలు రమా లలిత

## బిజెపి కురవి మండల అధ్యక్షునిగా బుడిగ భద్ర సేన గౌడ్

**కురవి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా అధ్యక్షులు కురవి మండలానికి బిజెపి నూతన అధ్యక్షునిగా తట్టుపల్లి గ్రామానికి చెందిన బుడిగ భద్రసేన గౌడ్ ను నియమించారు బుడిగా భద్రసేన గౌడ్ గతంలో కూడా కురవి మండలానికి అధ్యక్షునిగా




బాధ్యతలు నిర్వహించారని ప్రస్తుతం మళ్ళీ బిజెపి మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుడిగ భద్ర సేనగౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షునిగా నియమించిన మానుకోట జిల్లా అధ్యక్షులు మద్దిరాజు రామచంద్ర రావుకి, గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్‌కి, మాజీ జిల్లా అధ్యక్షులు యాప సీతయ్యకి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి రాజవర్ధన్ రెడ్డికి, రాచకొండ కొమురయ్యకి, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొనతం పెంటయ్యకి, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లుకి మానుకోట పార్లమెంట్ కో కన్వీనర్ సింగారం సతీష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యామ్నాయ పద్ధతులతో పోషకాహారం పంపిణీ

**మహబూబాబాద్, సెప్టెంబర్ 20(మనం ప్రతినిధి):** అంగన్వాడి కేంద్రాలలో కార్యకలాపాలను నిర్విరామంగా కొనసాగించేందుకు ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా పోషకాహారం పంపిణీ చేయడం జరుగుతుందని బుధవారంనాడు ఒ ప్రకటన ద్వారా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి తెలియజేశారు.జిల్లాలో 1435 అంగన్వాడి కేంద్రాలు ఉండగా అందులో పోషకాహారం పంపిణీ కానీ 491 అంగన్వాడి కేంద్రాలకు విలేజ్ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్స్ , బిల్ కలెక్టర్లు లద్వారా టేక్ హోమ్ రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు అదేవిధంగా డిజిటల్ పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలు టీషర్టు లింకు ద్వారా ప్రతిరోజు నిర్వహిస్తున్నామన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

### జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ

**మరిపెడ, సెప్టెంబరు 20(మనం న్యూస్):** అంగనవాడి ఉద్యోగులపై అధికారుల వేధింపులు ఆపాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ వెల్ఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. బుధవారం పదవరోజు సమ్మెలో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని అంగన్వాడి టీచర్స్ అండ్ అల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గాంధీ బొమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ అంగన్వాడీల కేసులు పెడతాం జైల్లో పెడతాం అంటూ ఆందోళన చేస్తున్న అంగన్వాడి కేంద్రాలపై దాడులు చేసి తాళాలు పగలగొట్టడం సరైన పద్ధతి



కాదని ఆమె అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాయి పాలెం సెక్టార్ లీడర్లు రాములమ్మ ,స్వరూప, మంగమ్మ, ధర్మారం సెక్టార్ లీడర్లు నీలమ్మ, లక్ష్మి, ఎల్లంపేట సెక్టార్ నాయకురాలుజ్యోతి, కవిత , నిలుకుర్తి సెక్టార్ నాయకురాలు ఉమా, తాళ్ల ఉకల్ సెక్టార్ లీడర్ రమా, స్వర్ణ , మరిపెడ సెక్టార్ నాయకురాలు కళమ్మ, పుష్ప, తదితరులు ఉన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) మరిపెడ నూతనకార్యవర్గం నియామకం

### అధ్యక్షుడిగా సత్తార్ పాషా, ప్రధానకార్యదర్శిగా మచ్చ రాజేష్

**మరిపెడ, సెప్టెంబరు 20(మనం న్యూస్):** మరిపెడ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండల నూతన కార్యవర్గాన్ని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ బుధవారం ప్రకటించారు. మరిపెడ మండల కేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్ హాల్లో



నిర్వహించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) ద్వితీయ మహాసభలో నూతన కమిటీని ఆయన ప్రకటించారు. ఎన్నికలు పరిశీలకులుగా సాయి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి వ్యవహరించారు. మండల అధ్యక్షులుగా సత్తార్ పాషా, ప్రధానకార్యదర్శిగా మచ్చ రాజేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వంకాయలపాటి తిరుమల్ రావు, గోవర్ధన్, కోశాధికారిగా చంద్రశేఖర్, సహాయ కార్యదర్శులుగా సిలువేరు ఉపేందర్, సయ్యద్ షానవాజ్, రేఖ అశోక్, ఎన్నికయ్యారు. మరిపెడ మండల నూతన కార్యవర్గానికి టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

## రైల్వే మూడవ లైను సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్ సెప్టెంబర్ 20(మనం ప్రతినిధి):** రైల్వే మూడవలైన సమస్యలను పరిగెత్తిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైల్వే మూడవ లైను కొరకు చేపడుతున్న భూసేకరణ సమస్యలను సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే మూడవ లైను కొరకు జిల్లాలోని కురవి గార్ల కేసముద్రం మండలాలలోని గ్రామాలలో 59.14 ఎకరాలు భూ సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. సదరు సర్వే చేసిన భూముల రైతులతో సావధానంగా మాట్లాడి ఒప్పించాలన్నారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.భూసేకరణ కొరకు రైతులకు అందజేసిన నష్టపరిహారం వారి ఖాతాలలో జమ అయిందా లేదా పరిశీలించాలన్నారు.అనంతరం 930 పి జాతీయ రహదారి వలిగొండ నుండి భద్రాచలం వరకు చేపడుతున్న పనులను సమీక్షిస్తూ మహబూబాబాద్ డివిజన్ లో 9 కి.మీ, తొర్రుర్ డివిజన్ లో 26.69 కి.మీ.ఉందన్నారు. జాతీయ రహదారి పనులు తొర్రుర్ వరకు వచ్చాయని, మహబూబాబాద్ తొర్రుర్ రహదారుల మరమ్మతులు వేగవంతంగా చేపట్టాలన్నారు.సాలార్ తండా నుండి ఆర్తి గార్డెన్ వరకు ఉన్న 6 కి.మీ.రహదారిని సిబ్బందిని 2 బృందాలుగా చేసి 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆర్డీఓ మహబూబాబాద్ ను ఆదేశించారు.జాతీయ రహదారి 365 బొద్దు గొండ, వేప చెట్టు తండా ల వద్ద రహదారి పనులను చేపట్టాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జాతీయ రహదారుల ఈఈ విద్యాసాగర్, మహబూబాబాద్, తొర్రుర్ ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, సర్వే అధికారి నర్సింహ మూర్తి, కేసముద్రం, కురవి, గార్ల , మహబూబాబాద్ తహసీల్దార్ లు నరేష్, సునీల్ ,స్వాతి బిందు, ఇమ్మనియెల్ సర్వే అధికారులు సంజయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



### 58 జిఓ కింద స్థలాలను వేగవంతంగా క్రమబద్ధీకరించాలి

ప్రభుత్వ స్థలాలలో నిర్మించుకున్న 125 గజాలలోపు ఇండ్ల స్థలాలను ఉచితంగా క్రమబద్ధీకరణ చేపట్టేందుకు జి.ఓ.58 ఉత్తర్వులు జారిచేసినందున అధికారులు పర్యవేక్షించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉత్తర్వులు 58 క్రింద చేపడుతున్న ఉచిత క్రమబద్ధీకరణ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న నిరుపేద కుటుంబాల వివరాలు నమోదు చేస్తూ నివేదిక అందజేయాలన్నారు.స్థలాల వివరాల నివేదిక కొరకు వాస్తవ సమాచారం సేకరించేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు.మహబూబాబాద్ లో 2 వేలకు పైగా ఉన్నాయని, కేసముద్రం, తొర్రుర్ లలో400 చొప్పున ఉన్నాయన్నారు.జిల్లా అధికారులు రెవిన్యూ అధికారులు, సర్వే అధికారులతో బృందం గా ఏర్పడి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

## రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులకు ఘన సన్మానం

### ఉచితంగా రక్తదానం చేస్తున్నందుకు గణేష్ యువసేన సన్మానం

**గార్ల, సెప్టెంబర్20(మనం న్యూస్):** మండలంలోని మారుమూల ప్రాంతమైన పినిరెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్వర్యంలో ఆపదలో ఉన్న రోగులకు ఉచితంగా రక్తదానం చేస్తుండటం అభినందనీయం అని గణేష్ యువ సేన సభ్యులు విశాల్, కట్టా రమేష్,దాత కలకోట వెంకటేశ్వరరావులు అన్నారు. పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్వర్యంలో ఉచిత రక్తదాన సేవలు చేస్తున్నందుకు గాను స్దానిక వర్తక సంఘం భవనంలో గణేష్ యువ సేన అధ్వర్యంలో 21వ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి, పూల మాలలు, మోమెంట్ లను అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన సన్మాన అభినందన సభలో వారు మాట్లాడుతూ కరోనా లాంటి ప్రాణాంతక మహమ్మారి విలయతాండవం చేస్తున్న సమయంలో రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీ,బెంగుళూరు వంటి రాష్ట్రాలలో సైతం ఎంతో మంది కి ఉచితంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడటంలో తమవంతు కృషి చేశారని వారి




సేవలను కొనియాడారు.రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ రక్తదాన సేవలు మరింతగా విస్తరించి ఎంతో మంది కి రక్తం అందించాలని అందుకు తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. అనంతరం క్లబ్ కన్వీనర్ సిహెచ్ కొండల్ రావు మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో గత మూడున్నర సంవత్సరాలలో ఇప్పటి వరకు 495 మందికి ఉచితంగా రక్తదానం చేసినట్లు తెలిపారు. యువతి, యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్,గణేష్ యువ సేన సభ్యులు, పురప్రముఖులు తదితరులు ఉన్నారు.

## నర్సింహులపేటకు హాస్పటల్ ఏర్పాటు చేయాలి..

### –నర్సింహులపేట జెడ్పిటీసి భూక్యా సంగీత

**దంతాలపల్లి, సెప్టెంబర్20(మనం న్యూస్):** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించ డానికి వచ్చిన జిల్లా వైద్యాధికారి అంబరిషను కలిసిన నర్సింహులపేట జెడ్పిటీసి భూక్యా సంగీత, ఈ సందర్భంగ డి యం అండ్ హెచ్ ఓ తో ఆమె మాట్లాడుతూ



నర్సింహులపేట మండలం కు ప్రత్యక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఏర్పాటు చెయ్యలని కోరారు,మారుమూల గ్రామాల,తండాల్లోని ప్రజలు వైద్యసదుపాయం కోసం దంతాలపల్లి వెళ్ళవలసి వస్తుందని అన్నారు,దాదాపుగా ఎక్కువగా రైతు కుటుంబాలు జీవిస్తున్న ఈ మండలంలో అత్యవసర సమయాల్లో పాము కాటు,తేలు కాటు వేసినా ప్రమాదాలు జరిగిన అత్యవసర సమయాల్లో వైద్యం అందిచే సదుపాయాలు లేనందున,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను వెంటనే ఏర్పాటు చెయ్యాలని కోరారు, పేద ప్రజల ప్రాణాలను రక్షించుటకు ప్రభుత్వం సత్వరమే నిర్ణయం ఈసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ మురళీధర్,సి హెచ్ ఓ బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలపై నిరంకుశ వైఖరి సరికాదు

**– కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి**

**తొర్రూరు సెప్టెంబర్ 20 (మనం న్యూస్):**అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం సరికాదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట అంగన్వాడీ సిబ్బంది చేపట్టిన నిరవధిక దీక్షలు పదవరోజు చేరుకున్నాయి. అంగన్వాడి నిరవధిక దీక్షలకు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్ల తాళాలను పగలగొట్టి సెంటర్లను తెరవడం సరికాదన్నారు.అంగన్వాడీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని అన్నారు, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన వెంటనే అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తూనం రోజా, కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, మేకల కుమార్, అంగన్వాడి నాయకులు గండి శైలజ, సుకన్య, లలిత, శైలజ మంజుల, సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సిబ్బంది. సమస్యలను సంస్కరించండి

**సిపిఐ, సిపిఎం నేతలు భాగం, నున్నా**

**కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించిన అంగన్వాడీ సిబ్బంది**

**ఖమ్మం, సెప్టెంబర్ 20(మనం న్యూస్):** సమాజంలో సేవా రంగంలో ఉన్న అంగన్వాడీ సిబ్బంది సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని సమ్మెను విచ్చిన్నం చేయడానికి యత్నిస్తుందని వారు ఆరోపించారు. 10 రోజులుగా సమ్మె చేస్తున్న జంగన్వాడీ సిబ్బంది బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనకు సిపిఐ, సిపిఎం నేతలు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసుపక్షాల నేతలు మాట్లాడుతూ అన్నింటిలో ముందున్న అని చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వం. అంగన్వాడీలకు సమకూర్చే సౌకర్యాలు, వేతనాలు ఇతర రాష్ట్రాల కంటే తక్కువగా ఉన్న ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని తెలంగాణ ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు హెల్త్ కార్డులు, ఇతర సదుపాయాలను కల్పిస్తున్నారని. మరికొన్ని రాష్ట్రాలు పదవి విరమణ తర్వాత కూడా సదుపాయాలు కల్పిస్తున్నాయని పింఛన్, పండుగ బోనస్లు ఇస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం మాత్రం గొప్పలు చెప్పుకుంటూ అంగన్వాడీల విషయంలో వివక్ష పాటిస్తుందని వారు. తెలిపారు. సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభించడమే కాకుండా విచ్చిన్నం చేసేందుకు ప్రయత్నిస్తుందని వారు ఆరోపించారు. అదే పరిస్థితి కొనసాగితే అంగన్వాడీ కేంద్రాలకు రక్షణగా నిలబడతామని చామపక్ష నేతలు అంగన్వాడీలకు భరోసా ఇచ్చారు. తాళాలు వేసి బెదిరింపులకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కలెక్టర్ ఐసిడిఎస్ పిడీలకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం నాయకులు యర్రా శ్రీకాంత్, వై. విక్రం, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు శింగు నర్సింహారావు, ఏఐటియుసి, సిఐటియు జిల్లా బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ. తోట రామాంజనేయులు, తుమ్మా విష్ణువర్ధన్. కళ్యాణం వెంకటేశ్వరరావు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి, కోటేశ్వరి, సుభా. రాధా, నాగమణి, పాపారాణి, బేబీరాణి, పద్మ, నిర్మల, రమా, చానా పద్మ, అచ్చమాంబ, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామ్మూర్తి, జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ కంచర్ల దయాకర్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 20(మనం న్యూస్):** శ్రీనివాస్ నగర్ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పెట్రోల్ బంక్ ప్రాంతంలో గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ కంచర్ల దయాకర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శాలవతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రాజా , కొత్తపల్లి మనోహర్ , మెట్టు వసంత్, దేవరకొండ సురేష్ బాబు , కార్తిక్ , జిబ్బు , వెక్కి , నమవారపు ఈశ్వర్ , సతీష్ , సూరేపల్లి ఉపేందర్ , నెమలి కిషోర్ , బాస్ పొంగ్ వెంకన్న , నార్మల్ వెంకన్న , గుడిపాటి రామయ్య , నమవారపు వంశి తదితరులు పాల్గొన్నారు .



**ఎస్ ఎస్ బి ఎం మహాసేన ఆఫీసులో...**

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు కంచర్ల దయాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్ ఎస్ బి ఎం మహాసేన ఆఫీసులో వృద్ధులకు, వికలాంగులకు పాలు , పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్ , బిసి సెల్ జిల్లా అధ్యక్షులు అంగడాల అనిల్ కుమార్ , ఖమ్మం జిల్లా టౌన్ అధ్యక్షులు మారపాక పృధ్వి , డిసిసి కారేపల్లి మండలం కమిటీ సభ్యుడు రమేష్ , వినయ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు .

# న్యూ భారత్ యూత్ ఆధ్వర్యంలో మహాఅన్నదానం.

**–భారస నాయకులు డి యస్ రవిచంద్ర,వొలాద్రి మల్లారెడ్డి,..**

**దంతాలపల్లి సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా న్యూ భారత్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ పంచాయతీ



కార్యాలయం పక్కన ప్రతిష్టాపన చేసిన గణపతి వద్ద చేపట్టిన మహా అన్నదాన కార్యక్రమాన్ని డోర్నకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు డిఎస్ రవిచంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్ రవిచంద్ర మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న యూత్ సభ్యులను అభినందించారు.యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గణపతికి ప్రతి రోజు పూజలు నిర్వహిస్తున్నామని ,ప్రతిరోజు గణేష్ మండపం ఆవరణలో పూజలు ఉంటాయని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించి ఆ భగవంతుని కృపకు పాత్రులవ్వాలని కోరారు.కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వీరబోయిన కిషోర్ కుమార్, ఎంపీటీసీ వెంకన్న, ఉప సర్పంచ్ చామకూరి సత్తమ్మ వెంకన్న, స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు,న్యూ భారత్ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కారుపోతుల రాములు గౌడ్,అధ్యక్షులు మిట్టకోల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జుజ్జూరు వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు కన్న కర్ణాకర్, రాచకొండ రామ్మూర్తి, మడుపు రామాచారి, గంధసిరి లక్ష్మయ్య,గుడికందుల యాకయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మతి మతిస్థిమితం లేక వ్యక్తి ఆత్మహత్య

**తొర్రూర్ సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** తొర్రూర్ మండలం మాటేడు గ్రామానికి చెందిన మృతుడు కొండ్ర సారయ్య(40) మతిస్థిమితం లేక ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో వారి వరి పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి పెద్ద చెరువు దగ్గర తుమ్మచెట్టుకు ఉరివేసుకున్నాడు. భార్య కొండ్ర దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ జగదీష్ తెలిపారు.

# 2024 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

**బిల్లును బీఆర్ఎస్ స్వాగతిస్తోంది**

**జనగణన, డీలిమిటేషన్ ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు**

**లోక్ సభలో మహిళా బిల్లుపై నామ గళం**

**ఖమ్మం, సెప్టెంబర్ 20(మనం బ్యూరో) :** సుదీర్ఘ కాలం తర్వాత చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపటం సంతోషంగా ఉందని, బిల్లును బీఆర్ఎస్ స్వాగతిస్తుందని ,అయితే ఇందుకు



సంబంధించి జనగణన, డీలిమిటేషన్ ప్రక్రియను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో వెల్లడించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం లోక్ సభలో మహిళా బిల్లుపై జరిగిన చర్చలో ఎంపీ నామ పాల్గొని మాట్లాడారు. బిల్లును బీఆర్ ఎస్ పార్టీ స్వాగతిస్తూ సమర్థిస్తుందని తెలిపారు. 128వ రాజ్యాంగ సవరణను, డీ లిమిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, 2024 ఎన్నికల్లో మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని నామ కేంద్రాన్ని కోరారు. 1996లో దేవగౌడ ప్రభుత్వం, 12వ లోక్ సభలో వాజపాయ్ ప్రభుత్వం, 13,15 లోక్ సభల్లో కూడా మహిళా బిల్లు ప్రస్తావనకు వచ్చిందని , కానీ ఆమోదించలేదని అన్నారు.15వ లోక్ సభకు సంబంధించి రాజ్యసభలో ఈ బిల్లు పాసయిందని, కానీ లోక్ సభలో పెండింగ్ లో పడిందని, ఇప్పటికైనా ఆమోదించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అయితే 2014 జూన్లో మొట్టమొదటి తెలంగాణా అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, కేంద్రానికి పంపించి, ఇప్పటికి 10 ఏళ్లయిందని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంల్లో సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జట్పీటీసీ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందని చెప్పారు. అలాగే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేస్తున్న ఘనత తెలంగాణా సీఎం కేసీఆర్ కు దక్కుతుందని నామ చెప్పారు. త్వరితగతిన మిగతా ప్రక్రియను పూర్తి చేసి, రానున్న ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.